తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫొన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463


# తీన్మార్


నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 294 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 6 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



## 200 యూనిట్లలోపు విద్యుత్ ఇక ఫ్రీ

### ఫిబ్రవరి నుంచే అమలు.. మార్చి బిల్లు జీరో

ఒక కుటుంబానికి ఒక కనెక్షన్‌కే అమలు

2022-23లో 2,181 యూనిట్లలోపు ఉండాలి

రేషన్ కార్డుకు ఆధార్ లింక్ అయి ఉండాలి

తొలి విడతలో 34,59,585 మందికి అమలు

ఏటా సర్కారుపై రూ.4,164 కోట్ల భారం



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): ఉచిత విద్యుత్తు కావాలంటూ ప్రజా పాలనలో దరఖాస్తు సమర్పించారా!? రేషన్ కార్డుతోపాటు ఆధార్ కార్డు, యునీక్ సర్వీస్ కనెక్షన్ (యూఎస్సీ) నంబర్లు పొందుపరిచారా..? గత (2022-23) ఆర్థిక సంవత్సరం 12 నెలల కాలంలో సగటున

మిగతా 2 లో

## హామీలను ప్రశ్నిస్తూ మంత్రి భట్టికి ఎమ్మెల్సీ కవిత లేఖ

### బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి 20వేల కోట్లు కేటాయించాలని డిమాండ్



2 లో..

## టీఎస్ పీఎస్సీకి కొత్త సెక్రటరీగా నవీన్ నికోలస్

### ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం



2 లో..

## ప్రొ. టి.మనోహర్ పర్యవేక్షణలో ఇటికాల అరుణకు డాక్టరేట్

### డాక్టరేట్ ప్రకటించినట్లు పరీక్షల నియంత్రణాధికారి పి. మల్లారెడ్డి వెల్లడి



2 లో..

## టీఎస్‌కు బదులుగా టీజీకి గైడ్ లైన్స్ సిద్ధం చేస్తున్న రవాణా శాఖ

### మరో రెండు మూడు రోజుల్లో విడుదల కానున్న మార్గదర్శకాలు





2 లో..

## రేవంత్ X హరీష్

### కృష్ణా ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు హరీష్ కౌంటర్



ప్రాజెక్టు కేంద్రానికి అప్పగించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని ఆరోపణలు

ప్రాజెక్టులను అప్పగిస్తున్నట్లు కేంద్ర జలశక్తి శాఖ మినిట్స్‌లో ఉందని వ్యాఖ్యలు

కృష్ణా ప్రాజెక్టులపై ప్రభుత్వాన్ని విమర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు

2





## ఎన్నికల ప్రచార సామగ్రిలో పిల్లలను ఏరూపంలో ఉపయోగించవద్దు

### నిబంధనలను ఉల్లంఘిస్తే బాలకార్మిక నిషేధ చట్టం కింద అభ్యర్థిపై చర్యలు

### రాజకీయ పార్టీలను హెచ్చరించిన ఈసీ

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): లోక్‌సభ ఎన్నికలకు ముందు, ఎన్నికల సంఘం సోమవారం రాజకీయ పార్టీలను పోస్టర్లు, కరపత్రాలతో సహా ఎలాంటి ప్రచార సామగ్రిలో పిల్లలను ఏ రూపంలోనైనా ఉపయోగించవద్దని

మిగతా 2 లో

## కోట్లు దోచుకునేందుకే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని మంత్రి కోమటిరెడ్డి ఆరోపణలు

హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అనే ఉదంతమే ఇందుకు ఉదాహరణ

నాణ్యత లేని పనులతో మూడేళ్లకే మేడిగడ్డ కూలిందని మండిపాటు



హైదరాబాద్, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో వసరం లేకున్నా కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టారని తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు. వేల కోట్లు దోచుకునేందుకే కాళేశ్వరం కట్టారని

మిగతా 2 లో

## నేడు తెలంగాణ భవన్‌కు రానున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

### ఉమ్మడి జిల్లాల నేతలతో బీఆర్ఎస్ అధినేత సమావేశం

### భవిష్యత్ కార్యచరణపై చర్చించనున్నట్లు సమాచారం



హైదరాబాద్, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం తెలంగాణ భవన్‌కు రానున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత తొలిసారిగా కేసీఆర్ తెలంగాణ భవన్‌కు వస్తున్నారు. నేడు ఉదయం 11 గంటలకు కృష్ణా పరివాహక ప్రాంతంలో ఉన్న ఉమ్మడి జిల్లాల నేతలతో బీఆర్ఎస్ అధినేత

మిగతా 2 లో



## కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుంది

### విజయసాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు

ఇప్పటికే పలుమార్లు బీఆర్ఎస్ నేతలు కూలిపోతుందని విమర్శలు

విభజన చట్టంలో ప్రత్యేక హోదా పెట్టలేదంటూ ప్రశ్నించిన ఏపీ ఎంపీ

2

# 200 యూనిట్లలోపు విద్యుత్తు ఇక ఫ్రీ



**మొదటి పేజీ తరువాయి**

నెలకు 200 యూనిట్లలోపు కరెంట్ వినియోగించారా..? అయితే, ఈనెల నుంచే మీకు ఉచిత విద్యుత్తు పథకం (గృహజ్యోతి) అమల్లోకి వచ్చింది. వచ్చే నెల నుంచి మీరు కరెంటు బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదు. ఫిబ్రవరి నెలలో వినియోగించిన కరెంటుకు మార్చి తొలి వారంలో రీడింగ్ తీసి బిల్లులు జారీ చేస్తారు కదా! గృహజ్యోతి పథకానికి అర్హులు ఎవరూ అప్పుడు కరెంటు బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదు. అప్పటి నుంచి వారికి జీరో బిల్లు జారీ చేస్తారు. కాకపోతే, ఉచిత విద్యుత్తు పొందే వినియోగదారులంతా తప్పనిసరిగా బకాయిలన్నీ చెల్లించేయాలి. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు హామీలను అమలు చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో గృహజ్యోతి పథకం ఒకటి. దీని కింద 200 యూనిట్లలోపు వినియోగదారులకు కరెంట్‌ను ఉచితంగా అందిస్తామని ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు హామీల అమలుకు ఇటీవల దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. వివిధ పథకాల అమలుకు 1,09,01,255 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో రేషన్ కార్డు/ ఆధార్ కార్డులు కలిగిన వారి దరఖాస్తులు 64,57,891. వారిలోనూ గృహవిద్యుత్తు సబ్సిడీ కోసం దరఖాస్తు చేసుకున్నవారు 34,59,585 మంది ఉన్నట్లు గుర్తించారు. తాజాగా ఆదివారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో పథకం అమలుకు సర్కారు ఆమోద ముద్ర వేసింది. పథకం అమలుకు ఏటా రూ.4,164 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. మరోవైపు, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలకు 101 యూనిట్ల వరకూ ఇప్పటికే ఉచిత విద్యుత్తును అందిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా, వారిని కూడా గృహజ్యోతి పథకంలో కలిపేస్తారు. అంటే, వారికి కూడా ఇకనుంచి 200 యూనిట్ల దాకా ఉచితంగా విద్యుత్ అందించనున్నారు. ఇక, వీరికి సంబంధించి రూ.222.60 కోట్ల బకాయిలు ఉండగా.. వాటిని ఏకకాలంలో డిస్కమ్‌లకు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతే నా.. ప్రతి నెల 20లోపు గృహజ్యోతి వినియోగదారుల వివరాలను డిస్కమ్‌లు ప్రభుత్వానికి అందించాలి. సంబంధిత చెల్లింపులను ఆ తదుపరి నెల ప్రభుత్వం చేస్తుంది.

**పథకం అమలుకు మార్గదర్శకాలు ఇలా..**

- 200 యూనిట్లలోపు వినియోగించే గృహ విద్యుత్తు వినియోగదారులు అర్హులు.
- ఒక కుటుంబంలో ఒక్క కనెక్షన్‌కే పథకం అమలు
- రేషన్ కార్డుకు ఆధార్ కార్డును తప్పనిసరిగా అనుసంధానం(లింక్) చేసుకుని ఉండాలి.
- ప్రజా పాలన దరఖాస్తులో యునీక్ సర్వీస్ కనెక్షన్ (యూఎస్‌సీ) నంబర్‌ను పొందుపరిచి ఉండాలి.
- డిస్కమ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ కనెక్షన్‌పై పేరు మార్పిడి చేయరాదు. ఏ వినియోగదారుడి పేరు ఉ ంటుందో అతడి పేరుతోనే బిల్లు జారీ అవుతుంది.
- 2022-23 ఆర్థిక సంవత్సరంలో వినియోగం ఆధారంగా అర్హులను నిర్ణయిస్తారు. అప్పట్లో వార్షిక వినియోగం 2160 యూనిట్లు ఉందని అనుకుందాం. దానికి 10 శాతం అదనంగా కలుపుతారు. అప్పుడు వార్షిక వినియోగం 2,376 యూనిట్లు అవుతుంది. దానిని 12తో భాగించి నెల సగటు తీస్తారు. ఇలా చేసినప్పుడు నెలకు సగటున 198 యూనిట్లు వస్తుంది. వారికి ఉచిత విద్యుత్తును అమలు చేస్తారు. అంటే, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 2,181 యూనిట్లలోపు విద్యుత్తును వినియోగించినవారే ఇప్పుడు ఈ పథకానికి అర్హులు అవుతారు. దీనికితోడు, బిల్లు జారీ సమయంలో కూడా వారు ఆ నెలకు 200లోపు విద్యుత్తును వినియోగించి ఉండాలి. పథకంలో చేరిన తర్వాత బకాయిలు చెల్లించకపోతే గృహజ్యోతిని అమలు చేయరు.

**ఈనెల 15లోగా వివరాలన్నీ సేకరించాలి**

రాష్ట్రంలో 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగిస్తున్న గృహజ్యోతి లబ్ధిదారుల నుంచి ఆధార్ కార్డుతోపాటు రేషన్ కార్డు (ఆహార భద్రత కార్డులు) వివరాల సేకరణ ప్రక్రియను ఈనెల 15లోగా పూర్తి చేయాలని ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ అధికారులను ఆదేశించారు. పథకం అమలుపై సోమవారం ఆయన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దరఖాస్తులను పరిశీలించడంతోపాటు వారి ఆధార్, ఆహార భద్రత కార్డులను సేకరించాలని నిర్దేశించారు. ప్రతి కనెక్షన్‌కు ఫోన్ నంబర్‌ను నవీకరించాలని చెప్పారు. యజమాని పేరును కనెక్షన్ నుంచి తొలగించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. వివరాల సేకరణ ఐచ్ఛికమేనని, 200 యూనిట్లలోపు కరెంట్ వినియోగించే వారు ప్రజాపాలనలో దరఖాస్తు పెట్టకపోయినా... వారి ఆధార్, ఆహార భద్రత కార్డుల వివరాలు తీసుకోవాలని సూచించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని విజయ సాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం పై ఇప్పటికే పలుమార్లు బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వం కూలిపోతుందని విమర్శలు చేశారు. తాజాగా ఏపీకి చెందిన రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. త్వరలోనే కూలిపోతుందన్నారు. విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. రాజ్యసభలో రాష్ట్రపతి స్పీచ్ చర్చలో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ముఖ్యంగా ఏపీ ప్రజల మనోభావాలను కాంగ్రెస్ పార్టీ గౌరవించలేదన్నారు. 2004లో తెలంగాణ ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టింది. పదేళ్ల తరువాత చిట్టచివరిలో అశాస్త్రీయంగా రాష్ట్రాన్ని విభజించారు. ఎన్నికల నోటిఫికేషన్ పది రోజుల ముందు రాష్ట్రాన్ని విభజించారు. ఎన్నికల్లో లాభం పొందాలనే ఉద్దేశంతో ఇలా చేశారు. ఏపీపై కాంగ్రెస్ కి చిత్తశుద్ధి ఉంటే విభజన చట్టంలో ప్రత్యేక హోదా ఎందుకు పెట్టలేదు అని ప్రశ్నించారు.

## నేడు తెలంగాణ భవన్‌కు రానున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

**మొదటి పేజీ తరువాయి**

సమావేశం అవనున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ముఖ్యనేతలు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. కృష్ణా బేసిన్‌లో ఉన్న ఉమ్మడి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడంపై భవిష్యత్ కార్యచరణపై చర్చించనున్నారు. అసెంబ్లీ సమావేశాలు, క్యాబినెట్‌లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై బీఆర్ఎస్ నేతలు చర్చ జరుపనున్నారు. అలాగే అసెంబ్లీ సమావేశాల తర్వాత నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు సంబంధించి రేపటి సమావేశంలో గులాబీ నేతలు చర్చించనున్నారు.

## కోట్లు దోచుకునేందుకే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని మంత్రి కోమటిరెడ్డి ఆరోపనలు

**మొదటి పేజీ తరువాయి**

అన్నారు. నాణ్యత లేని పనుల వల్ల మేడిగడ్డ మూడేళ్లకే కూలిందని మండిపడ్డారు. కాంగ్రెస్ కట్టిన నాగార్జునసాగర్, శ్రీశైలంలో ఒక్క పగులు కూడా లేదని చెప్పారు. హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అనే అధికారి ఉదంతం బీఆర్ఎస్ లంచాలకు ఉదాహరణ అని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. బాలకృష్ణ అనే ఆర్డీవో క్యాడర్ అధికారి రూ.1000 కోట్లతో దొరికాడని తెలిపారు. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్‌కు 5 వేల ఎకరాలు ఉన్నాయని అతడి బండారం త్వరలో బయటకు వస్తుందని అన్నారు. కేసీఆర్ ఇంకా ప్రైవేటు విమానం లీజ్ క్యాన్సిల్ చేసుకోలేదని.. కుటుంబంతో దుబాయ్‌కు పారిపోవచ్చనే లీజు కొనసాగిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.కీలక శాఖలన్నీ తనవద్ద పెట్టుకుని కేసీఆర్ దోపిడీ చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ ఫామ్‌హౌజ్‌కు బ్రాంచ్‌కెనాల్ ద్వారా నీరు ఇచ్చారని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు.

## రేవంత్ x హరీష్

హైదరాబాద్, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): కృష్ణా ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు హరీష్ కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రాజెక్ట్‌లను అప్పగించేది లేదని ప్రభుత్వం రంకెలేస్తోందని, కానీ ఇటీవల జరిగిన కేఆర్ఎంబీ మీటింగ్‌లోనే ప్రాజెక్ట్‌లను కేంద్రానికి అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో కేఆర్ఎంబీ మీటింగ్ జరిగిందని, ఈ మీటింగ్‌లోనే ప్రాజెక్టులను అప్పగించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని ఆరోపించారు. నెల రోజుల్లో 15 ఔట్ లెట్స్‌ను కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగిస్తున్నట్లు కేంద్ర జలశక్తి శాఖ మినిట్స్‌లో కూడా ఉందని తెలిపారు. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యత కేఆర్ఎంబీకి అప్పగించేందుకు ఇరు రాష్ట్రాల అధికారులు ఒకే చెప్పారని ఇక నుండి తెలంగాణ, ఏపీ అధికారులు ఎవరైనా డ్యామ్ పైకి వెళ్లాలంటే కేఆర్ఎంబీ పర్మిషన్ తీసుకోవాల్సిందేనని అన్నారు. ప్రాజెక్టులను అప్పగించింది నిజం కాకపోతే ప్రభుత్వం ఎందుకు వివరణ ఇవ్వలేదని ప్రశ్నించారు. తాను ప్రెస్ మీట్ పెట్టాక రాష్ట్ర ప్రభుత్వం మినిట్స్‌లో తప్పులు ఉన్నాయని కేంద్రానికి లేఖ రాసిందని ఆరోపించారు. ప్రాజెక్టులపై వివరణ ఇచ్చేందుకు పెట్టిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వితండవాదం తప్ప మరేమీ లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించలేదని మీరు కేవలం రెండు నెలల్లో రాష్ట్ర ప్రాజెక్టులను కేంద్రం చేతిలో పెట్టారని విమర్శించారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి తమపై దుర్భాషలాడుతున్నారని ఫైర్ అయ్యారు. ప్రభుత్వాలు ఉండేది రాజకీయాల కోసం కాదు ప్రజల కోసమని హితవు పలికారు. ప్రభుత్వానికి భేషజాలు ముఖ్యం కాదని రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని సూచించారు.

## ఎన్నికల ప్రచార సామగ్రిలో పిల్లలను ఏరూపంలో ఉపయోగించవద్దు




**మొదటి పేజీ తరువాయి**

కోరింది. రాజకీయ పార్టీలకు పంపిన తన సలహాలో ఎన్నికల ప్రక్రియలో పార్టీలు, అభ్యర్థులు ఏ విధంగానైనా పిల్లలను ఉపయోగించుకోవడం పట్ల ఎన్నికల సంఘం తన జీరో టాలరెన్స్ విధానాన్ని తెలియజేసింది. బిడ్డను ఒడిలో పెట్టుకుని తీసుకెళ్లినా, వాహనంలో తీసుకెళ్లినా, ర్యాలీలకు నాయకులు, అభ్యర్థులు ప్రచార కార్యక్రమాల్లో పిల్లలను ఏ విధంగానూ ఉపయోగించుకోకూడదని కమిషన్ పేర్కొంది. కవిత్వం, పాటలు, మాట్లాడే మాటలు, రాజకీయ పార్టీ లేదా అభ్యర్థుల చిహ్నాల ప్రదర్శనతో సహా ఏ విధంగానైనా రాజకీయ ప్రచారానికి పిల్లలను ఉపయోగించుకోవడంపై కూడా ఈ నిషేధం వర్తిస్తుంది అని కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఎన్నికల కమిషన్‌లో కీలకమైన వాటాదారులుగా రాజకీయ పార్టీ ముఖ్య పాత్రను నిరంతరం నొక్కిచెబుతున్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడంలో చురుగ్గా పాల్గొనాలని ఆయన వారిని ప్రత్యేకంగా కోరారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే, బాలకార్మిక నిషేధ చట్టం కింద అభ్యర్థిపై చర్యలు తీసుకోవచ్చు. వాస్తవానికి ఎన్నికల టైంలో కౌశిక్ రెడ్డి ఇలా చేశాడు. ఎన్నికల ప్రచారం చివరి రోజు తన భార్య, కూతురుతో కలిసి నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. మీకు దండం పెడతా.. ఒక్క ఛాన్స్ ఇవ్వండి.. నాకు ఓటేసి నన్ను గెలిపించండి.. నేను చేయాల్సిన ప్రచారం చేసిన.. ఇక సాదుకుంటరో, సంపుకుంటరో మీ ఇష్టం.. నన్ను, నా భార్య, నా బిడ్డను సాదుకుంటారో.. ఓడించి ఉరేసుకొమ్మంటారో మీ చేతుల్లోనే ఉంది. ఓట్లేసి గెలిపిస్తే విజయ యాత్రకు నేను వస్తా.. లేకపోతే డిసెంబర్ నాలుగో తారీఖు నాడు నా శవ-యాత్రకు మీరు రండి." అంటూ కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అప్పుడు చాలామంది ఇదే డిమాండ్ ను తెరపైకి తీసుకు వచ్చారు. పిల్లలతో ప్రచారం చేయించవద్దు. వేదికలపైకి పిల్లలను రానివ్వకుండా చట్టం చేయాలి.. ఎలక్షన్ కమిషన్ ఒక నిబంధన పెట్టాలి అనే డిమాండ్ అప్పుడే వచ్చింది. ఇప్పుడు ఎలక్షన్ కమిషన్ నిర్ణయం తీసుకుంది.

## ఈడీ సమన్లపై ఎమ్మెల్సీ కవిత పిటిషన్ విచారణ వాయిదా

**లిక్కర్ కేసుకు విచారణకు కవిత రావడంలేదంటూ సుప్రీంకోర్టుకు ఈడీ వెల్లడి**

**ఈ నెల 16న కు విచారణను వాయిదా వేసిన సుప్రీం ధర్మాసనం**



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): ఈడీ సమన్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దాఖలు చేసిన పిటిషన్ విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఈ నెల 16న విచారిస్తామని జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ల ధర్మాసనం తెలిపింది. గత విచారణలో కవిత పిటిషన్ ను నళినీ చిదంబరం, అభిషేక్ బెనర్జీ కేసులతో కలిపి విచారిస్తామని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. సోమవారం విచారణ మొదలుకాగా ఈ పిటిషన్ పై తుది విచారణ చేపట్టాలని కవిత తరఫున వాదనలు వినిపిస్తున్న న్యాయవాది కపిల్ సిబల్ న్యాయస్థానాన్ని కోరారు. అయితే, గతంలో వేర్వేరు కేసుల్లో ఇచ్చిన ఉత్తర్వులతో పాటు రికార్డులను పరిశీలించాల్సి ఉందని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలోనే విచారణను వాయిదా వేసింది. గత విచారణ సందర్భంగా నళినీ చిదంబరం, అభిషేక్ బెనర్జీ కేసులతో పిటిషన్‌ను జతపరిచిన విసయం తెలిసిందే. ఢిల్లీ లిక్కర్ కేసుకు సంబంధించి ఎమ్మెల్సీ కవిత విచారణకు రావడంలేదంటూ ఈడీ తరఫు న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలిపారు. సమన్లు స్వీకరించడంలేదని చెప్పారు. దీనిపై కపిల్ సిబల్ కల్పించుకుంటూ.. ఈడీ సమన్లు చట్టవిరుద్ధమని అన్నారు. గత విచారణలో కవితకు సమన్లు జారీచేయబోమని కోర్టుకు ఈడీ తెలిపిందని గుర్తుచేశారు. అయితే, అది కేవలం ఒకసారికి మాత్రమేనని, ప్రతిసారీ కాదని ఈడీ న్యాయవాది బదులిచ్చారు. ఈ క్రమంలో అన్ని అంశాలను ఈ నెల 16న జరిగే విచారణలో వింటామని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

## హామీలను ప్రశ్నిస్తూ మంత్రి భట్టికి ఎమ్మెల్సీ కవిత లేఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తూ రాష్ట్ర హోం మంత్రి భట్టి విక్రమార్కకు ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. బడ్జెట్‌లో బీసీ సంక్షేమం కోసం 20 వేల కోట్లు కేటాయించాలని పేర్కొన్నారు. బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పిస్థామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. బీసీ సంక్షేమానికి రానున్న ఐదేళ్లల్లో లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారని కవిత పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఎంబీసీల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో 50 కోట్లతో జయశంకర్ బీసీ ఐక్యతా భవనాలు నిర్మిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చారన్నారు. వీటన్నంటిని అమలు చేయాలని లేఖలో కవిత స్పష్టం చేశారు.

## టీఎస్ పీఎస్సీకి కొత్త సెక్రటరీగా నవీన్ నికోలస్

హైదరాబాద్, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో ప్రక్షాళన కొనసాగుతోంది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ బాధ్యతలు నిర్వహించే ఈ కమిషన్ లో తెలంగాణ ప్రభుత్వం కీలక మార్పు చేసింది. టీఎస్ పీఎస్సీకి కొత్త సెక్రటరీని నియమించింది. కొత్తగా సెక్రటరీగా నవీన్ నికోలస్ ను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ప్రస్తుత సెక్రటరీ అనితారామచంద్రన్ ను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సెక్రటరీగా ట్రాన్స్ ఫర్ చేశారు. టీఎస్ పీఎస్సీతో పాటు పలు శాఖల్లోని అధికారులను కూడా తెలంగాణ ప్రభుత్వం మార్పులు, చేర్పులు చేసింది. ఐఅండ్ పీఆర్ (సమాచార పౌరసంబంధాలు) శాఖ ప్రత్యేక కమిషనర్ గా ఎం.హనుమంతరావు నియమించింది. అలాగే కె.అశోక్ రెడ్డిని ఉద్యానవన శాఖ డైరెక్టర్ గా బదిలీ చేసింది. హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారి బి.బాల మాయాదేవిని బీసీ సంక్షేమ కమిషనర్ గా బదిలీ చేసింది. వ్యవసాయశాఖ డైరెక్టర్ బి.గోపిని మత్స్యశాఖ కమిషనర్ గా ఎఫ్ఏసీలో నియమిచింది. టీఎస్ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.నిర్మలాకాంతి వెస్లీని డబ్ల్యూసీడీ, ఎస్సీ డెవలప్ మెంట్ డైరెక్టర్ గా బదిలీ చేశారు. అయితే వాకాటి కరుణను ఆ పదవి నుంచి తప్పించారు. వెస్లీకి ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ పదవి కూడా కొనసాగుతుంది.

## ప్రొ. టి.మనోహర్ పర్యవేక్షణలో ఇటికాల అరుణకు డాక్టరేట్

హన్మకొండ కేయు, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనిర్సిటీ చరిత్ర విభాగం పరిశోధకురాలు ఇటికాల అరుణ డాక్టరేట్ సాధించారు. ఈ మేరకు చరిత్ర విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ తాళ్ళపల్లి మనోహర్ ప్రకటించారు. ఈ పరిశోధన ఆచార్యులు ప్రొఫెసర్ తాళ్ళపల్లి మనోహర్ పర్యవేక్షణలో హైదరాబాద్ రాజ్యంలో మహిళా విద్యాభివృద్ధి అనే అంశంపై చేసిన పరిశోధనకు గానూ అరుణకు డాక్టరేట్ ప్రకటించినట్లు కె.యూ. పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య పి. మల్లారెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం మండలాపురం గ్రామానికి చెందిన అరుణ, తెలంగాణా గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కొత్తగూడెంలో చరిత్ర అధ్యాపకురాలిగా పనిచేస్తున్నారు. అరుణ పలు జాతీయ సెమినార్లలో పాల్గొని పరిశోధన పత్రాలను ముద్రించారు. ఈ సంద్భంగా అరుణను చరిత్ర విభాగం బోధన బోధనేతర సిబ్బంది అభినందించారు.

## టీఎస్‌కు బదులుగా టీజీకి గైడ్ లైన్స్ సిద్ధం చేస్తున్న రవాణా శాఖ

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మంత్రిమండలి సమావేశంలో తెలంగాణ రాష్ట్రం పేరును టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీంతో వాహనాల నంబర్ ప్లేట్లపై ఇక నుంచి టీఎస్‌కు బదులుగా టీజీ ఉండనుంది. ఈ మేరకు రవాణా శాఖ గైడ్‌లైన్స్ కూడా సిద్ధం చేస్తోంది. మరో రెండు మూడు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల కానున్నాయి. కాగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 1.50 కోట్లకు పైగా వాహనాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు కొత్తగా 10 వేల నూతన వాహనాల రిజిస్ట్రేషన్స్ జరుగుతున్నాయి. అయితే ఇకపై కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాల నంబర్ ప్లేట్లపై మాత్రమే టీజీగా మార్చే యోచనలో అధికారులు ఉన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# నమ్మదగిన మిత్రులు లేని నితీష్

మరోసారి కూటమిని మార్చి, తొమ్మిదో సారి బీహార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం ద్వారా సొంతంగా రాష్ట్ర శాసనసభలో మెజారిటీ తెచ్చుకోలేకపోయినా, చివరకు అతిపెద్ద పార్టీగా ఏర్పడకపోయినా తరచూ కూటములు మార్చడం ద్వారా సుదీర్ఘకాలం ముఖ్యమంత్రి పదవిలో ఉండగలగడం ద్వారా జెడియు అధినేత నితీష్ కుమార్ విజయవంతమైన రాజకీయవేత్తగా మనుగడ సాగించగలుగుతున్నారు. అయితే, వివాదాలకు తావులేకుండా మంచి పరిపాలన అందిస్తున్నారని ప్రజలలో ఏర్పర్చుకున్న విశ్వాసాన్ని ఆయన ఈ క్రమంలో పోగొట్టుకున్నట్లు స్పష్టం అవుతుంది. రాజకీయ అవసరాలకోసం ఆయనతో పొత్తు కోసం ఎవ్వరో ఒకరు ముందుకు వస్తున్నా ఋూనమ్మదగిన మిత్రులు' అంటూ లేకుండా మిగిలారని చెప్పవచ్చు. దానితో లోక్‌సభ ఎన్నికల అనంతరం ఆయన రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది. సరిగ్గా సంవత్సరం క్రితం, 2023 జనవరి 30న తాను చావనైనా చస్తాగాని తిరిగి బిజెపితో జత కట్టనని స్పష్టం చేశారు. 2022లో బిజెపితో బంధం తెంచుకొని, ఆర్జేడితో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత డిసెంబర్, 2022లో 2025 ఎన్నికలలో ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ నేతృత్వంలో మహాఘట్‌బంధన్ ఎన్నికలకు వెడుతుందని ప్రకటించారు. అంటే, పరోక్షంగా తన రాజకీయ వారసుడు తేజస్వి అనే సంకేతం కూడా ఇచ్చారు.మరోవంక, సరిగ్గా నెల రోజుల క్రితం నితీష్ కుమార్ కు బిజెపి ద్వారాలు శాశ్వతంగా మూసుకు పోయిన్నట్లు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఒక విధంగా దేశంలో తిరుగులేని పార్టీగా బిజెపి ఉంది. అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ట అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాదరణ విశేషంగా పెరిగిందని, తాము 400 లోక్ సభ సీట్లు గెలుచుకుంటామని బిజెపి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కానీ, ప్రాణప్రతిష్ట జరిగిన వారం రోజులకే బీహార్‌లో నితీష్ కుమార్ తో చేతులు గడపడం గమనిస్తే పూర్తి మెజార్టీపై బిజెపి కలత చెందుతుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఋూఇండియా' కూటమి ఏర్పడినప్పటి నుండి బీజేపీలో అసహనం వ్యక్తం అవుతుంది. ఆ కూటమిలో కీలక నేతలను కేంద్ర దర్యాప్తు సంస్థలు వెంటాడుతుందనగా, మరోవంక గత పదేళ్లుగా ఉనికి కోల్పోతున్న ఎన్డీయే పరిధిని విస్తరించుకొనేందుకు విస్తృతంగా ప్రయత్నాలు చేస్తున్నారు. దక్షిణాదిగా బిజెపికి గల ఏకైక కోట కర్ణాటక చేజారడంతో దిక్కుతోచక గతంలోని ఋూచేదు అనుభవాలు'ను దిగమింగి జేడీఎస్‌ను అక్కున చేర్చుకున్నారు. తమిళనాడులో సరికొత్త కూటమి ఏర్పర్చాలనే ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. రెండు తెలుగు రాస్త్రాలలో పార్టీ పరిష్టితి అగమ్యగోచరంగా ఉంది. ఇప్పుడున్న సీట్లలో 50కు పైగా కోల్పోయే ప్రమాదం కనిపిస్తుండడంతో వాటిని ఎక్కడ భర్తీ చేసుకోవాలనే ఆందోళన బయలుదేరింది. అటువంటి సమయంలో తమతో చేతులు కలపకపోతే జెడియు చీలిపోతుందనే భయం సృష్టించి నితీష్ కుమార్‌ను అక్కున చేర్చుకున్నారు. కారణాలు ఏవైనా కావచ్చు, కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి చిన్నాభిన్నం అవుతున్నది. మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ కాంగ్రెస్ తో సంబంధం లేకుండా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. రామమందిరం కారణంగా బిజెపి బలోపేతం కావడం నితీష్ కుమార్‌కు ఆందోళన కలిగించవచ్చు. అదేసమయంలో బిజెపి సహితం నితీష్ కుమార్ లేకుండా ఎన్నికలకు వెడితే బీహార్ లో భారీ నష్టం చూడాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నట్లు స్పష్టం అవుతుంది. నితీష్ కుమార్ ఏ కూటమిలో ఉంటె ఆ కూటమికి కనీసం 20 లోక్ సభ సీట్లను గెలిపించే సత్తా ఉంది. అందుకనే బిజెపి ఆయన వెంట పడింది. 2020 అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఒక వంక తనతో పొత్తు పెట్టుకుంటూనే మరోవంక ప్రధాని మోదీకి ఋూహనుమంతుడు' మాదిరిగా మారిన చిరాగ్ పాశ్వాన్‌ను ప్రయోగించి, జెడియు పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో అభ్యర్థులను పెట్టించి, అతితక్కువగా 43 స్థానాలకు పరిమితం చేయించారని నితీష్ ఆగ్రహంతో ఉన్నారు. కనీసం 25 స్థానాలను చిరాగ్ పాశ్వాన్ కారణంగా కోల్పోయారు. అదే సమయంలో తొలిసారి బీజేపీ అత్యధికంగా 74 సీట్లు గెల్చుకుంది. అతిపెద్ద పార్టీగా గెలిచినా ఆర్జేడీ కన్నా 1 సీట్ మాత్రమే తక్కువ. మరోవంక, జెడియును కట్టడి చేయడంలో విశేష పాత్ర పోషించిన పాశ్వాన్ బాబాయి పశు పతి కుమార్ పరస్ ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకున్నారు. రాజకీయంగా నితీష్ కుమార్ ను తుదముట్టించడం కోసం బిజెపి వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నట్లు గ్రహించే హడావుడిగా ఆగష్టు, 2022లో బిజెపితో బంధం తెంచుకొని, ఆర్జేడీ, కాంగ్రెస్ లతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేశారు.అయితే, సామజిక కలయికల ప్రాతిపదికన బీజేపీకి వ్యతిరేకంగా పోటీచేస్తే తాము ఓటమి చెందుతామని కనీసం ఏడుగురు జెడియు ఎంపీలు భయపడుతు న్నారు. అందుకనే జెడియు ఎంపీలు, ఎంపీలలో కనీసం సగం మంది బీజేపీతో చేరకపోతే పార్టీని చీల్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. నితీష్ కుమార్ కు మరోసారి బిజెపితో చేతులు కలపక తప్పలేదు. అయితే, కేవలం లోక్ సభ ఎన్నికల వరకు మాత్రమే కనీసం 15 శాతం ఓట్లు ఉన్న నితీష్ కుమార్ అవసరం బిజెపికి ఉంది.ఆ తర్వాత ఏదోవిధంగా నితీష్ ను గద్దె దించి బీజేపీ వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేసేందుకు పావులు కదుపుతారు. అప్పుడు బిజెపి ఎత్తుగడలను తట్టుకోవడం నితీష్ కు సాధ్యం కాకపోవచ్చు.ఇప్పుడు బిజెపి ఎంపిక చేసిన ఇద్దరు ఉప ముఖ్యమంత్రులను చూస్తే ఆ పార్టీ ఉద్దేశ్యం వెల్లడి అవుతుంది. వారిద్దరూ నితీష్ ను రాజకీయంగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వారే. రాష్ట్ర శాసనమండలిలో తలకు ఓ రిబ్బన్ కట్టుకున్న ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరిని ఉద్దేశించి ఎందుకని నితీష్ అడిగితే, ఋూమిమ్ములను గద్దె దింపాలని దీక్ష చేపట్టాను. గద్దె దింపిన తర్వాతనే దానిని తీస్తాను' అని స్పష్టంగా చెప్పారు. ఇప్పుడు ఉపముఖ్యమంత్రిగా కూడా అదే రిబ్బన్ తో కనిపిస్తున్నారు. ఇక, రెండో ఉపముఖ్యమంత్రి విజయ్ సిన్హా గతంలో బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన్నప్పుడు స్పీకర్ గా ఉంటూ ముఖ్యమంత్రి నితీష్‌ను ఎన్నో ఇబ్బందులకు సభలో గురిచేశారు. ఇప్పుడు కూడా అదే మిషన్ లో ఉన్నారని చెప్పవచ్చు. బలమైన ప్రాంతీయ పార్టీలను విచ్ఛిన్నం చేయడం ద్వారానే తాము బలం పెంచుకోగలమని పలు రాస్త్రాలలో బిజెపి వ్యూహాత్మకంగా చేస్తున్న ప్రయత్నాలలో భాగంగానే బీహార్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు చొరవ తీసుకున్నట్లు కనిపిస్తుంది.

# ప్రజా సేవకై ముందుంటా..... కూనూరు

- ప్రజలందరూ సేవా భావంతో మేలుగాలి
- ఏ కష్టం వచ్చిన అందుబాటులో ఉంటా....
- త్వరలో ట్రస్ట్ ఏర్పాటు చేయబోతున్న
- ప్రముఖ వ్యాపార వేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్



కూనూరు సాయి కుమార్ గౌడ్







రామన్నపేట, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): ప్రజలందరూ సేవా భావంతో మెలగాలని రామన్న పేట మండలంలోని భోగారం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం నాడు మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ త్వరలోనే పలు రకాల సేవ కార్యక్రమాలు నిర్వహించుటకు ట్రస్టు ఏర్పాటు చేయబోతున్నానని, ఏ కష్టం వచ్చిన ప్రజలకి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఎవరికైనా ఎలాంటి ఆపద వచ్చినా సమాచారం తెలియ జేయమని తెలియ జేశారు. ఇప్పటి వరకు ఎన్నో రకాలుగా సేవ కార్యక్రమాలు చేయడం జరుగు తుందని, ఇక నుండి విస్తృతంగా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్లా శీను, ఎస్కే.మోహిన్, రాపోలు శ్రీకాంత్, కడారి అభి, నేరటి సామి, రాపోల్ నాగరాజు, బిఎన్.యాదవ్, బైకానీ మల్లేష్, మేడి స్వామి, కొక్కుల శంకర్, మేడి నరేష్, జిల్లా శీను, మేడి స్వామి, కే.రవి, కడారి లక్ష్మణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు వైద్యం నిర్వహిస్తున్న డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

**డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**




హనుమకొండ, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): కాకతీయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో పనిచేస్తున్న ప్రభుత్వ వైద్యులు అక్కడ పనిచేయకుండా ప్రైవేటుగా వైద్యం నిర్వహిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి మాట్లాడారు ప్రభుత్వ వైద్యులు ప్రైవేటు వైద్యం నిర్వహించకూడదని, గతంలోనే ప్రభుత్వం జీవో 119/2006 విడుదల చేసిందని, వారు పనిచేసే చోట ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉండాలని 2022 సంవత్సరంలో డిఎంహెచ్వో సర్కులర్ జారీ చేశారని, జీవోలను, అమలు చేయకుండా తుంగలోకి తొక్కుతూ, ధనార్జనే ధ్యేయంగా కొంతమంది ప్రభుత్వ వైద్యులు వ్యవహరిస్తున్నారు, చాలామంది నిరుపేదలు వైద్యం కోసం వస్తే అక్కడ డాక్టర్లు లేకపోవడంతో, ప్రైవేటు హాస్పిటల్ ను సంప్రదిస్తున్నారు. నిరుపేదలకు అత్యాధునికమైన వైద్య సౌకర్యాలతో ఏర్పాటుచేసిన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో పనిచేసే వైద్యులు ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటూ, ప్రైవేటు సేవ చేస్తున్న వారిపై, చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, ఉపాధ్యక్షులు మంద సుచందర్, సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

- చెర్వుగట్టు వార్షిక బ్రహ్మోత్సవాల రివ్యూ సమావేశం
- హాజరైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





నల్గొండ జిల్లా ప్రతినిధి, జనవరి 05(తీన్మార్ న్యూస్): జిల్లాలోని నార్కెట్‌పల్లి మండలం, చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈనెల 14 నుండి 21 వరకు అత్యంత వైభవంగా జరిగే శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవముల రివ్యూ మీటింగ్ లో నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవములకు తెలంగాణ రాష్ట్రం నుండి నలుమూలలుగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పాలొన్ని ఈ బ్రహ్మోత్సవములను విజయం చేయాలి. గుట్ట పైన మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఏక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



పెబ్బేరు, ఫిబ్రవరి 05(తీన్మార్ న్యూస్): జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెబ్బేరు ప్రెస్ క్లబ్ సభ్యులతో అన్నారు. పెబ్బేరు ప్రెస్ క్లబ్ అద్యక్షుడు బాలవర్ధన్ పాలకవర్గ ఆధ్వర్యంలో సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. ఉమ్మడి జిల్లాలోనే మొట్టమొదటి సారిగా నిర్మించిన ప్రెస్ క్లబ్ నేడు శిథిలావస్థకు చేరుకొని ప్రమాదకరంగా మారిందని, పునరుద్ధరణ కోసం సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ప్రభుత్వ పథకాల్లో మొదటి ప్రాధాన్యతగా జరలిస్టులకు కూడా న్యాయం చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పరుశరాముడు, మందడి చిరంజీవి, గోపాలకృష్ణ, కిరణ్ కుమార్ గౌడ్, బాలరాజు, రాజేందర్ శెట్టి, స్వామి, అతీఖ్ పాషా, ఉమా శంకర్, తదతరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై




దేవరకద్ర ప్రతినిధి, ఫిబ్రవరి 05(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, మదనాపురం మండలం, పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా సోమవారం శేఖర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమన్వయం అందిస్తూ, సమస్యలు పరిష్కరిస్తూ, శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని అలాగే మండల ప్రజలంతా సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వ్యవహ రించడం జరుగుతుందని ఎస్సై అన్నారు.

# క్రికెట్ పోటీలో విన్నర్ గా నిలిచిన శ్రీ వైష్ణవి కళాశాల విద్యార్థులు




భువనగిరి టౌన్, ఫిబ్రవరి (తీన్మార్ న్యూస్): పట్టణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద మరియు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా యువజనోత్సవ క్రీడా పోటీలు 2024లో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విన్నర్ గా శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల భువనగిరి విద్యార్థులు నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మదిర మల్లేశం విద్యార్థులను అభినందించారు.

# ఈ నెల 20న నవోదయ ప్రవేశ పరీక్ష

కాగజ్‌నగర్,: కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశానికి పరీక్ష ఈ నెల 20న నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల నుంచి 4458 మంది విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి 983 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. నిర్మల్ జిల్లా నుంచి 1208 మంది దరఖాస్తు చేసుకోగా, 6 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నారు. మంచిర్యాల జిల్లా నుంచి 1188 మంది విద్యార్థులకు, ఏడు పరీక్షా కేంద్రాలు, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి 1079 మందికి ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.

# ఓటరు జాబితా రూపకల్పనలో పార్టీల పాత్ర కీలకం:కలెక్టర్



ఆసిఫాబాద్ : ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల పాత్ర కీలకమైనదని కలెక్టర్ బోరడే హేమంత్ సహదేవరావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆర్డీవో సురేష్‌తో కలిసి గుర్తిం పు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20, 21 తేదీల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామన్నారు. 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు, మరణించిన వారి పేర్లు జాబితా నుంచి తొలగించేందుకు నేతలు సహకరించాలని కోరారు. పేర్లు, చిరునామా ఇతర వివరాల సవరణ కోసం అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాయి కుమార్ గౌడ్ ను సన్మానించిన గ్రామ యువకులు



రామన్నపేట, ఫిబ్రవరి 05(తీన్మార్ న్యూస్): గ్రామంలో ఏ ఆపద వచ్చినా నేనున్న అంటూ ముందుకు వచ్చి వారి కుటుంబ పరిస్థితులు తెలుసుకుని వారికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ ను గ్రామానికి చెందిన యువకులు రామన్నపేట మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జల్లా శీను, ఎస్కే.మోహిన్, రాపోలు శ్రీకాంత్, కదారి అభి, నేరటి స్వామి, రాపోల్ నాగరాజు, బిఎన్ యాదవ్, బైకానీ మల్లేష్, మేడి స్వామి, కొక్కుల శంకర్, మేడి నరేష్, జిల్లా శీను, మేడి స్వామి, కే.రవి, కదారి లక్ష్మణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళలకు బియ్యం

## నిత్యావసర సరుకులు పంపిణీ

నేరేడుచర్ల, ఫిబ్రవరి 05(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి కూతురు అల్లుడు రాచర్ల సతీష్ కావ్య ల వివాహ వార్షికోత్సవ సందర్భంగా సోమవారం నేరేడుచర్లలో నిరుపేదలకు బియ్యం నిత్యవసర సరుకులుపంపిణీ చేశారు. మేడారం గ్రామానికి చెందిన నిరుపేద మహిళలు భీమన సైదమ్మ ఏమోరి సీతమ్మ లకు బియ్యం నిత్యవసరసర్కు లతో పాటు ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు రాచకొండ రామ్మోహన్ రావు 500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాచకొండ విజయలక్ష్మి, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాచకొండ రామ్మోహన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి అంజయ్య, రాచకొండ శ్రీనివాసరావు, గరిణె అరుణకుమారి, పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, కోశాధికారి గరిణె రాధిక, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు కందిబండ హరిప్రసాద్, వనిత క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సంధ్య,



మాజీ కోశాధికారి ఈగ భాగ్యలక్ష్మి, భువనగిరి కళావతి, శ్రీరామ్, ధనలక్ష్మి, గరణె అనురాధ, రాచకొండ పావని, కట్టమూరి విజయ, ఏచూరి పద్మ, చిత్తనూరి సమత, తదితరులు పాల్గొన్నారు.

# ఈవియంల మొదటి స్థాయి తనిఖీ పారదర్శకంగా

## నిర్వహణ :: జిల్లా కలెక్టర్



ములుగు, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుండి 9 వరకు ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ ( ఎఫ్ ఎల్ సి) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ లోని ఈవిఎం గోడౌన్ లో ఈవిఎం మెషిన్ల లెవెల్ చెకింగ్ ప్రక్రియను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, లోకసభ 2024 సాదారణ ఎన్నికల కొరకు భారత ఎన్నికల సంఘం, న్యూఢిల్లి సూచనలు మేరకు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి, హైదరాబాద్ జారీ చేసిన ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో జిల్లాలోని 636 బియులు, 484 సియూలు, 489 వివి పాట్ లకు జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో మొదటి స్థాయి తనిఖీ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ ఈ ప్రక్రియను లైవ్ వెబ్‌కాస్టింగ్ ద్వారా చూసేలా ఏర్పాట్లు చేశామన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణు గోపాల్ పర్యవేక్షణలో ఎఫ్ఎల్సీ నిర్వహణ జరుగుతున్నదని అన్నారు. ఈవీఎంలలో సాంకేతిక లోపాలను నిపుణులు పరిశీలిస్తారన్నారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణు గోపాల్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులలో సృజనాత్మక తను వెలికితీసేందుకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్

**–జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ**

**– ఈనెల 15 నుండి 17 వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల పట్టణ స్థాయిలో పదో తరగతి టాలెంట్ టెస్ట్ నిర్వహణ.**

**– టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ**



ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05(తీన్మార్ న్యూస్): విద్యార్థులలో సృజనాత్మక తను వెలికితీసేందుకు, భయాన్ని తగ్గించేందుకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ లోనీ డిఈఓ కార్యాలయంలో టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మతోపాటు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఎస్ఎఫ్ఐ చేస్తున్న కృషిని అందరు అభినందించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న పదవ తరగతి విద్యార్డులు ఈ ఎస్ఎఫ్ఐ టేలెంట్ టెస్టులో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పట్టణ, మండల స్థాయిలో 15–17 వరకు పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ ఎవరి పాఠశాలల్లో వారికి నిర్వహిస్తామని తెలియజేశారు. ఉద్యమాలతో పాటు విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు పెట్టడంతో వారిలో ఉన్న సృజనాత్మకతను పరీక్షల పైన వారికున్న భయాన్ని పోగొట్టేందుకే జిల్లా వ్యాప్తంగా గత 25 సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షకు ధీటుగా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని, పట్టణ, మండల స్థాయిలో మండలానికి టాప్ ఐదుగురిని ఎంపిక చేసి, జిల్లా స్థాయి టెస్ట్ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. వారి సిలబస్ నుండే 100 మార్కులకు ఆల్ఫాబెట్ రూపంలో అన్ని సబ్జెక్టులు ఈ ప్రశ్న పత్రంలో ఉంటాయని విద్యార్థులకు చాలా ముఖ్యమైనటువంటి ప్రశ్నలను మాత్రమే ఈ పరీక్ష పత్రాల్లో ఇస్తామని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పర్వీన్, జిల్లా ఉపాధ్యక్షులు రాజు జిల్లా సహాయ కార్యదర్శి సంగీత జిల్లా కమిటీ సభ్యులు వెంకటలక్ష్మి, శరణ్య, స్పందన, నవ్య, తరుణ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం

**– బెట్టేతండా లిఫ్ట్ కు 33.83 కోట్లు నిధులు మంజూరు**

**– 2040 ఎకరాలకు సాగునీరు**

**– మంత్రి ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం**

**– గిరిజన రైతుల్లో వెల్లి విరిసిన ఆనందం**

**చెప్పింది చేస్తాడు.... చేసేదే చెబుతాడు ...**

**జడ్పిటిసి బుజ్జి మోతిలాల్**



పాలకవీడు, ఫిబ్రవరి 05తీన్మార్ న్యూస్): గిరిజన గ్రామాల రైతుల చిరకాల వాంఛ నెరవేర్చేందుకు మంత్రి ఉత్తమ్ అభయ హస్తం అందించారు. 2040 ఎకరాల టేలాండ్ భూములకు సాగునీరందించేందుకు బెట్టె తండా లిఫ్టు నిర్మాణానికి 33.83 కోట్ల రూపాయలు నిధులు మంజూరీ చేయించారు. అంతేకాకుండా ఈ ప్రాంతాల అభివృద్ధికి మరిన్ని వరాల జల్లులు కురిపించారు. పాలకవీడు మండలంలోని బెట్టే తండా సజ్జాపురం, పాడియా తండా ప్రాంతాల్లోని గిరిజన రైతుల భూములు సస్యశ్యామలం కానున్నాయి. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని ఆర్ 12 మైనర్ కాల్వ ద్వారా సాగునీరు అందుతున్నప్పటికీ టేలాండచ భూములు కావడంతో సాగు నీరు సరిగా సరఫరా కాక పంటలు ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితిని అధిగమించేందుకు ఈ గ్రామాల తలాపునే ఉన్న మూసీ నదిపై లిఫ్ట్ నిర్మించి సాగునీరందించాలని పాలకవీడు జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ నాయక్ ఎన్నో ఏళ్లుగా చేస్తున్న ప్రయత్నం ఫలించింది. ఆదివారం బెట్టే తండా గ్రామంలో గిరిజన రైతుల ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్నంటాయి. జెడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతిలాల్ నేతృత్వంలో మంత్రి ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి బుజ్జి మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ చెప్పింది చేస్తాడని చేసేదే చెబుతాడని, గిరిజన ప్రాంత ప్రజల సంక్షేమం కొరకు మంత్రి ఉత్తమ్ చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. ఇటీవల శాసనసభ కు జరిగిన ఎన్నికలలో మంత్రి ఉత్తమ్ దృష్టికి సమస్య తీవ్రతను తీసుకువెళ్లగా తక్షణమే హామీ ఇచ్చారు. ఈ మేరకు లిఫ్ట్ నిర్మాణానికి ఇటీవల ఉన్నతాధికారులచే ప్రతిపాదనలు తయారు చేయించి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ లిఫ్ట్ తో పాటు నీటి నిల్వ కొరకు చెక్ డాం నిర్మించాలని, గత ప్రభుత్వ హయాంలో మూడున్నర కోట్లతో బెట్టే తండా, శూన్య పాడు రహదారి నిర్మాణం ప్రతిపాదనలకే పరిమితమైందని వీటి రోడ్డు నిర్మించాలని కోరిన వెంటనే ప్రతిపాదనలు తయారుచేసి పంపాలని అధికారులను ఆదేశించారని త్వరలో నిధులు మంజూరీ చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇదేవిధంగా మూసోద్దు సింగారం, ఎల్లాపురం గ్రామాలలో సాగునీటి లభ్యత కొరకు లిఫ్ట్ లు మంజూరి చేయాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన జాన్ పహాడ్ ఉర్సు ఉత్సవాలకు హాజరైన మంత్రి కృష్ణ పరివాహక గ్రామాలన్నీ మంచినీటి ఎద్దడితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణ పరిష్కారంగా కృష్ణా నది నుండి జాన్ పహాడ్ వరకు పైప్ లైన్ ద్వారా నీటిని రప్పించి ఫిల్టర్ చేసి మహాకాళి కూడా జాన్ పహాడ్ దర్గా, కల్మెట తండా, శూన్య పాడు, కొత్త తండా, చెరువు తండ కోమటికుంట, పాడియా తండా, బెట్టే తండా, సజ్జాపురం గ్రామాలకు మంచినీటిని సరఫరా జరిగేలా అధికారులు ప్రతిపాదనలు పంపితే వెంటనే నిధులు మంజూరు చేయిస్తానన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో గిరిజన ప్రాంతాలు అన్ని రంగాలలో వెనుకబాటుకు గురయ్యాయని మంత్రి ఉత్తమ్ అందజేస్తున్న సహకారం మరువలేదని గిరిజన ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నీమా నాయక్, మండల నాయకులు మాలోతు మోతిలాల్ నాయక్, బాండావత్ శివాజీ నాయక్, బాండావత్ శ్రీను నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు బాండావత్ నగేష్, నాయకులు మాలోతు హాథిరాం, మాలోతు అరుణ, ధీరావత్ రవి నాయక్, వడత్యా బాలాజీ, నాగ్య, శ్రీను రమణ, వినోద్, కిషన్, సందీప్, నాగేశ్వరరావు, మంగ్య, శివ, మధు, శంకర్ ,హరి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేయాలి




**– అక్షిత దిన పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ**

**– చేసిన ప్రముఖ వ్యాపార వేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్**



రామన్నపేట, ఫిబ్రవరి 05(తీన్మార్ న్యూస్): పత్రికల సేవలు మరువలేనివని ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం నాడు మండల కేంద్రంలోని విశ్రాంతి భవనం లో అక్షిత దిన పత్రిక 2024 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలని అన్నారు. పత్రికలు ప్రజల సమస్యలు తీర్చే క్రమంలో ముందు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జల్లా శీను, ఎస్కే.మోహిన్, రాపోలు శ్రీకాంత్, కదారి అభి, నేరటి సామి, రాపోల్ నాగరాజు, బిఎన్.యాదవ్, బైకానీ మల్లేష్, మేడి స్వామి, కొక్కుల శంకర్, మేడి నరేష్, జిల్లా శీను, మేడి స్వామి, కే.రవి, కదారి లక్ష్మణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.




# మెడికల్ కాలేజీ పనులను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం**

ములుగు, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): సోమవారం ప్రేమ్ నగర్ లోని మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులను నాలుగు జిల్లాల మెడికల్ కళాశాలల ప్రిన్సిపల్స్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన మెడికల్ కళాశాలల ప్రిన్సిపల్స్ కు జిల్లా కలెక్టర్ తన కార్యాలయంలో పుష్పగుచ్చంతో స్వాగతించారు. అనంతరం వారితో కళాశాల అంశంపై చర్చించి ప్రేమ్ నగర్ నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుంచి మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభం అవుతాయని విద్యార్థులకు అవసరమయ్యే తరగతి గదులను వసతి గృహాలను వాటి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాకు వచ్చిన వివిధ కళాశాల ప్రిన్సిపల్స్ బృందం జిల్లా విద్యార్థుల వసతి కోసం బిసి హాస్టల్ ను, సామాజిక ఆరోగ్య ఆసుపత్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మెడికల్ కళాశాల డీన్ విమల థామస్ , కెఎంసి వరంగల్ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్, నర్సంపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ బాలాజీ, ములుగు సామాజిక ఆసుపత్రి వైద్య అధికారి డాక్టర్ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కార మార్గం చూపాలి

## జిల్లా కలెక్టర్ శశాంక



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 05(తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డితో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు, మండల ఆధికారులు, మున్సిపల్ అధికారులు ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను, ప్రజావాణి రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. రిజిస్టర్ లో నమోదు చేయడం ద్వారా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి వాటిలో ఎన్ని పరిష్కరించడం జరిగిందని, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని తెలుస్తుందని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన సమస్యల పై సత్వరమే స్పందించి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. జిల్లా శాఖల వారీగా ప్రతి శాఖకు సోషల్ మీడియాలో ట్విటర్ అకౌంట్ ఉండాలన్నారు. గ్రామ పంచాయతీలకు కేటాయించిన స్పెషల్ ఆఫీసర్లకు ఈ నెల 6వ తేదీన ఒక్క రోజు ఓరియేంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఉంటుందన్నారు. స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7 నుండి 14 వరకు ప్రతి గ్రామంలో సానిటైజేషన్ డ్రైవ్ కొనసాగుతుందని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (158) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## ములుగు ఆర్డీవో సత్యపాల్ రెడ్డి



ములుగు, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 24 దరఖాస్తులు రాగా, అందులో (09) రెవెన్యూ, (15) ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా అదనపు ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ రాములు,ఏ ఎం ఓ బద్దం సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికీ మత్స్యకార సంఘం సన్మానం



పెబ్బేరు, ఫిబ్రవరి 05(తీన్మార్ న్యూస్): నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గొడుగు బాల వర్ధన్ ముదిరాజ్ ను పెబ్బేరు పట్టణంలో సంఘం భవనం ముందు జ్యోతిరావు పూలే ముదిరాజ్ యువజన సంఘం, మత్స్య సహకార పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సంధర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ మత్స్య సహకార సంఘం నుంచి ప్రెస్ క్లబ్ కు పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. గొడుగు బాలవర్ధన్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సంక్షేమ కార్యక్రమాలు వివిధ సేవా కార్యక్రమాలు మీడియా రూపంలో ప్రపంచానికి తెలియజేసే ప్రయత్నంలో ముందు ఉంటానని ఆయన తెలియజేశారు. అన్ని రంగాల్లో కూడా ముదిరాజులు ముందుండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిరావు పూలే యువజన సంఘం అధ్యక్షులు గోనెల భరత్, అధ్యక్షులు సంగనమోని శ్రీనివాసులు, గోనెల అరవింద్, భాను, వినోద్, మహేష్, దుర్గ ప్రసాద్, బాలకృష్ణ, రాజు, శివాజీ, నరసింహ, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు చింతకాయల కురుమూర్తి, మహేష్, గోనెల బాలస్వామి, గోనెల సహదేవుడు, భీముడు, కే.బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కులగణన ప్రారంభం



తిరుపతి : తిరుపతి జిల్లా పరిధిలోని 40 మండలాల్లో కులగణన నమోదు ప్రక్రియ శుక్రవారం మొదలైంది. మొదటిరోజు క్షేత్రస్థాయిలో అనేకచోట్ల సర్వర్లు మొరాయించడంతో కులగణన సర్వేకు ఆటంకం ఏర్పడింది. గంటలకొద్ది సర్వర్లు పనిచేయకపోవడంతో సిబ్బందితోపాటు ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. కులగణనకు సంబంధించి ఒక్కొక్కరిని సర్వేచేసేందుకు ఐదు నుంచి పది నిమిషాల సమయం పడుతోంది. సర్వేలో సెక్షన్–1లో 8 ప్రశ్నలు, కుటుంబ పెద్ద విషయంలో 11 ప్రశ్నలు, సెక్షన్–2లో కుటుంబ సభ్యుల వివరాలకు సంబంధించి 12 ప్రశ్నలు నింపాల్సి ఉంటోంది. సర్వరు సక్రమంగా పనిచేస్తే కుటుంబం మొత్తం సర్వే చేసేందుకు 15 నుంచి 20 నిమిషాల వ్యవధి తీసుకుంటోంది. సర్వర్లు సతాయిస్తే ఇక అంతే సంగతులు. జిల్లా వ్యాప్తంగా చాలాచోట్ల సర్వే చేసేందుకు అధిక సమయం తీసుకోవడంతో క్షేత్రస్థాయి సిబ్బందికి అనేక ఇబ్బందులు తలెత్తాయి. ఆధార్‌కు సంబంధించి రెండేసిసార్లు ఓటీపీ నమోదు చేయాల్సి ఉండటంతో మరిన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. జిల్లాలోని 691 సచివాలయాల పరిధిలో 12,357 క్లస్టర్లు ఉండగా 7,14,853 గృహాలకుగాను 20,56,578 మందిని సర్వే చేయాల్సి ఉంది. మొదటిరోజు 15,963 గృహాలు, 29,701 మంది కుటుంబ సభ్యులను సర్వే చేశారు. జిల్లా వ్యాప్తంగా గృహాలు 2.23%, కుటుంబ సభ్యులు 1.44% సర్వే చేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.

# పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.1.75 కోట్లు స్వాధీనం



విడపనకల్లు,:ఎలాంటి పత్రాలు లేకుండా పెద్ద మొత్తంలో తరలిస్తున్న నగదును పోలీసులు పట్టుకున్నారు. సెబ్ అదనపు ఎస్పీ రామకృష్ణ, గుంతకల్లు డీఎస్పీ నర్సింగప్ప విడపనకల్లులో వివరాలు వెల్లడించారు.జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు అధికారుల పర్యవేక్షణలో విడపనకల్లు శివారు రాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రంలో ఎస్ఐ ఖాజాహుసేన్, సెబ్ ఎస్ఐ రమణారెడ్డి ఉదయం వాహనాలను తనిఖీ చేశారు. ఆ సమయంలో బళ్లారి వైపు నుంచి అనంతపురం దిశగా కారు వచ్చింది. దానిని తనిఖీ చేయగా రూ.1.75 కోట్లు నగదు ఉంది. దానిని నెల్లూరు జిల్లా ఉదయగిరి మండలం చౌటపల్లికి చెందిన పందాల కృష్ణారెడ్డి తరలిస్తున్నారు.ప్రస్తుతం ఆయన కర్ణాటకలోని సిరుగప్పలోని గుమ్మడి లేఅవుట్లో నివాసం ఉంటున్నారు. పోలీసులు అతన్ని నగదుకు సంబంధించిన పత్రాలను చూపించాలని ప్రశ్నించారు. దానికి సంబంధించిన ఆధారాలు లేవని, తాను బెంగళూరులో ఇంటి స్థలాన్ని కొనుగోలు చేశానని, దానికి చెల్లించడానికి సిరుగుప్ప నుంచి నగదును తరలిస్తున్నానని చెప్పారు. ఆధారాలు లేకపోవడంతో పట్టుకున్న నగదు, వాహనాన్ని జప్తు చేసి ఐటీ అధికారులకు అప్పగిస్తున్నట్లు అధికారులు చెప్పారు.

# తెలంగాణ బాట పడుతున్న ఇతర రాష్ట్రాల కూలీలు



మంచిర్యాల: కేసీఆర్ సర్కారు వ్యవసాయాన్ని పండుగలా మార్చింది. ప్రాజెక్టుల నిర్మాణం, చెరువుల పూడికతీతతో పాటు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధువంటి పథకాలు తీసుకొచ్చి బీడు భూములన్నీ సస్యశ్యామలంగా మార్చింది. ఇక్కడి రైతులతో పాటు కూలీలకు చేతినిండా పనిదొరుకుతుండగా, ఇతర రాష్ట్రాల వారికి సైతం ఉపాధి చూపినైట్లెంది. ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, బిహార్, జార?ండ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివస్తున్న కూలీలు వరి, పత్తి చేలల్లో పనులు చేస్తూ సంపాదించుకుంటున్నారు. మరోవైపు రైస్ మిల్లులు, భవన నిర్మాణ రంగాల్లో సైతం పని చేస్తున్నారు. ఒకరోజులో స్థానికులు మూడు నుంచి నాలుగెకరాల్లో నాటు వేస్తుండగా, అదే వలస కూలీలు మాత్రం ఆరు నుంచి ఎనిమిది ఎకరాల్లో నారు పీకి, నాట్లు వేస్తున్నారు. మరోవైపు ఎకరంలో నాటు వేయాలంటే స్థానికులు గంపగుత్తగా రూ. 5 వేలు తీసుకుంటారు. దీనికి అదనంగా పీకిన నారును అందించేందుకు మరో ఇద్దరు అవసరం. వీరికి అదనంగా మరో రూ. 2 వేలు ఖర్చవుతాయి. ఈ లెక్కన ఎకరానికి రూ. 7 వేల దాకా ఖర్చవుతుంది. అదే వలస కూలీలతో నాటు వేయిస్తే వ్యయం తగ్గుతుంది. నారు పీకడం, కట్టలు కట్టడం, నాటు వేసే వారికి పంచడం, నాటు వేయడం అంతా కలిపి మొత్తంగా ఎకరానికి రూ. 4500 తీసుకుంటున్నారు. దీంతో రైతుకు ఎకరానికి దాదాపు రూ. 2500 ఆదా అవుతున్నాయి. దీంతో స్థానిక రైతులు వలస కూలీలతో నాటు వేయించేందుకు ఆసక్తి చూపుతున్నారు.మాది యూపీలోని పిలిబిత్ జిల్లా. నాలుగేండ్ల సంది తెలంగాణకు వచ్చి వ్యవసాయ పనులు చేసుకుంటున్నం. ఒక్క మా జిల్లా నుంచే 400 మందికి పైగా వచ్చినం. మంచిర్యాలతో పాటు కరీంనగర్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, నిర్మల్, సిరిసిల్ల జిల్లాల్లో వరి, పత్తి తీత పనులు చేస్తున్నం. మాకు ఓ ఏజెంటు ఉన్నడు. ఆయన ఎక్కడ పని ఉంటే అక్కడికి పంపిస్తడు. ఒక్కొక్కరికీ దాదాపు రూ. 1200పైనే కూలి పడుతుంది. అందుకే మావోళ్లంతా తెలంగాణకు లైను కడుతున్నరు. సీజన్‌ల నెలన్నర నుంచి రెండు నెలలు దాకా పని దొరికితే చాలు. మళ్లీ ఇంటికి పోయినంక చిన్న చిన్న పనులు చేసుకుంటం. మంచిర్యాల జిల్లాకు 14 మందిమి ఒక టీమ్‌గా వచ్చినం.

# మారకపోతే మరణ శాసనమే!.. పర్యావరణ మార్పులతో అనూహ్య పరిణామాలు



హైదరాబాద్, : 'ప్రకృతిలో జరిగే మార్పులకు అనుగుణంగా మారే జీవులే మనుగడ సాగిస్తాయి.. లేదంటే అంతరించిపోతాయి'.. డార్విన్ జీవ పరిణామ సిద్ధాంత సారాంశం ఇది. ప్రస్తుతం పర్యావరణ మార్పులతో కలుగుతున్న విపరీత పరిణామాలకు గుల్మార్గ్, మోరంచపల్లి ఘటనలు కేవలం కొన్ని ఉదాహరణలు. ఇలాంటి విపరీత పరిణామాలు ఇంకా ఎన్నో జరుగుతున్నాయి, మరెన్నో జరుగబోతున్నాయి. వీటిని తట్టుకునేందుకు మనం సిద్ధంగా ఉంటేనే మనుగడ సాధ్యమవుతుంది. భూమి పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఇలా అంతరించిపోయిన జాతుల సంఖ్య దాదాపు 500 కోట్లు. ఇప్పుడు సుమారు 90 లక్షల జీవజాతులు మాత్రమే భూమిపై మనుగడ సాగిస్తున్నాయి. భూతాపం కారణంగా ఎండాకాలం, వానకాలం, శీతాకాలం మధ్య ఉండే విభజన చెరిగిపోతున్నది. ఎండాకాలంలో వానలు కురుస్తున్నాయి. వానలు దంచికొడతాయనుకొనే జూలై, ఆగస్టులో వడగాడ్పులు కనిపిస్తున్నాయి. చలితో వణకాల్సిన డిసెంబర్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తాజా నివేదిక ప్రకారం 2023లో ప్రపంచవ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతలు 1.48 డిగ్రీల సెంటీగ్రేడ్ మేర పెరిగాయి. ఇది మానవ చరిత్రలోనే అత్యధిక పెరుగుదల. 'అత్యంత వేడి సంవత్సరంగా' 2023 రికార్డు నెలకొల్పింది. పర్యావరణ మార్పులతో కలిగే ప్రకృతి విపత్తులతో ప్రజల జీవన స్థితిగతులు తీవ్రంగా ప్రభావితం అవుతాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. గతేడాది వానకాలంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తాయని అటు ప్రభుత్వం, ఇటు ప్రజలు అంచనా వేశారు. కానీ ఊహకందని విధంగా వడగాడ్పులు దేశవ్యాప్తంగా వందల మందిని బలిగొన్నాయి. ప్రభుత్వాలు గానీ, ప్రజలుగానీ సిద్ధంగా లేకపోవడమే ఇందుకు ఉదాహరణ. ఇలాంటి పరిస్థితుల్లో పంట ఉత్పత్తులు, ఆదాయ వనరులు దెబ్బతింటాయి. పర్యావరణ మార్పులతో ఇప్పటికే జరుగుతున్న విపరీత పరిణామాలను ప్రభుత్వాలతోపాటు ప్రజలు క్షుణ్ణంగా గమనించాల్సిందే. ప్రకృతి విపత్తులు ఇబ్బంది పెట్టినా ప్రజలను ఆదుకునేలా ఆహార ధాన్యాల నిల్వలు, వైద్య వ్యవస్థ బలోపేతం, మౌలిక వసతుల పటిష్ఠం చేయడం వంటివాటిపై ప్రభుత్వాలు దృష్టిపెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రభుత్వాల సలహాలు, సూచనలు ప్రజలు పాటించాలని స్పష్టం చేస్తున్నారు. లేదంటే మన చేతితో మనమే 'మరణ శాసనం' రాసుకున్నట్టు అవుతుందని హెచ్చరిస్తున్నారు. చలికాలంలో ఆ ప్రాంతమంతా మంచు దుప్పటి కప్పుకొన్నట్టుగా ఉంటుంది. ముఖ్యంగా జనవరిలో ఆ ప్రాంతంలో పడే మంచు వర్షాన్ని చూడటానికి వేలాది మంది పర్యాటకులు వస్తుంటారు. యాపిల్ తోటలకు ఈ ప్రాంతం ప్రసిద్ధి. ఆ ప్రాంతం మొత్తం బీడు భూమిని తలపిస్తున్నది. పర్యాటకులు రావడం లేదు. యాపిల్ ఉత్పత్తి పడిపోయింది. ప్రజలు, రైతుల జీవనోపాధి దెబ్బతిన్నది. పర్యావరణ మార్పుల ఫలితం ఇది.

# పెండింగ్ పనులు పూర్తి చేయాలి: కలెక్టర్



నల్గొండ:జిల్లాలో డిండి ఎత్తిపోతల పథకం కింద చేపట్టిన జలాశయం భూసేకరణ, పునరావాస కేంద్రాల పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్(రెవెన్యూ) జే.శ్రీనివాస్‌తో కలిసి రెవెన్యూ, భూసేకరణ, ఇరిగేషన్ శాఖల అధికారులతో డిండి ఎత్తిపోతల పథకం కింద చేపట్టిన సింగరాజుపల్లి, చింతపల్లి, డిండి మెయిన్‌కెనాల్, కిష్టరాయినిపల్లి, శివన్నగూడెం, గొట్టిముక్కల రిజర్వాయర్‌ల భూసేకరణ పునరావాస కేంద్రం ఏర్పాటు పనుల ప్రగతిపై సమీక్షించారు. ఏఎంఆర్‌పీలో భాగంగా చేపట్టిన పెండ్లిపాకల, ఉదయ సముద్రం, డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు, భూసేకరణ, పునరావాస పనులు, అంబా భవాని, అయిటిపాముల, కాళేశ్వరం, పొగిళ్ల ఎత్తిపోతల పథకం పనులపై సమీక్షించారు. డిండి ఎత్తిపోతల పథకానికి సంబంధించి నిర్వాసితుల పునరావాస కల్పనకు నోటిఫికేషన్ జారీ చేయాలని దేవరకొండ ఆర్‌డీవోను ఆదేశించారు. ఉదయ సముద్రం కెనాల్ పెగ్ మార్కింగ్ పనులు వేగవంతం చేయాలని సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీని కలెక్టర్ ఆదేశించారు. ఆర్‌డీవోలు రవి, దామోదర్‌రావు, శ్రీరాములు, ఇరిగేషన్ ఈఈలు యాదవ్‌కుమార్, రాములు, యలమందయ్య, శ్రీధర్‌రావు, వైటీపీఎస్ ఈఈ బుచ్చయ్య, ఎస్‌డీసీ యూనిట్–1 అధికారి లీల పాల్గొన్నారు.

# బల్దియాలో బదిలీలు తప్పవా!



కరీంనగర్:నగరపాలకసంస్థలో దీర్ఘకాలికంగా తిష్ట వేసుకొని ఉన్న ఉద్యోగులకు స్థానచలనం తప్పేట్లు లేదు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడం, మున్సిపాలిటీలను కాస్త ప్రక్షాళన చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో బదిలీలపై సర్వత్రా చర్చమొదలైంది. నగరపాలకసంస్థలో సంవత్సరాలుగా పాతుకుపోయిన ఉద్యోగులు బదిలీ కానున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కొత్తగా పాలనాపగ్గాలు చేపట్టగానే, మూడు సంవత్సరాలకు మించి ఒకేచోట ఉన్న ఉద్యోగులను బదిలీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అన్ని మున్సిపాలిటీలకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ క్రమంలోనే నగరపాలకసంస్థ కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగుల్లో మూడు సంవత్సరాలకు మించి ఎంతమంది ఉన్నారనే లెక్కలు తీస్తున్నారు. కార్యాలయంలో దాదాపు 150 వరకు ప్రభుత్వ ఉద్యోగులు ఉండగా, ఇందులో 20మంది వరకు దీర్ఘకాలికంగా ఇక్కడే విధులు నిర్వర్తిస్తున్నట్లు సమాచారం. నగరపాలకసంస్థలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, రెవెన్యూ, పారిశుధ్యం ప్రధాన విభా గాలుగా ఉన్నాయి. ఇందులో కొంతమంది ఇక్కడే తిష్ట వేసి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. తమకు ఏర్పడిన పరిచయాలతో సదరు ఉద్యోగులు అక్రమాలకు తోవ వేసుకుంటున్నారని, స్థాన చలనంతోనే దీనికి అడ్డుకట్ట వేయొచ్చని ఉన్నతాధికారులు సైతం భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే మూడు సంవత్సరాలు పైబడి పనిచేస్తున్న ఉద్యోగుల జాబితాను సిద్ధం చేసినట్లు సమాచారం. ప్రజాపాలన కార్యక్రమాలు, అనంతరం దరఖాస్తులు ఆన్‌లైన్ చేయడంపైనే అధి కారులు దృష్టి సారించారు. ఈ సమయంలో ఉద్యోగులను బదిలీ చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని ఇన్నాళ్లు ఆగిన అధికారులు. సంక్రాంతి సెలవులు సైతం ముగియడంతో త్వరలోనే బదిలీపై దృష్టిపెట్టే అవకాశం ఉంది. కొంతమంది అధికారులు మాత్రం స్వచ్ఛందంగానే బదిలీపై వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా ఇంజినీరింగ్ విభాగంలో ఉన్న అధికారులు ఎక్కువగా బదిలీపై ఆసక్తి చూపుతున్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ సెలవులో వెళ్లారు. ఈనెల 17 నుంచి 24 వరకు సెలవులో ఉన్నట్లు బల్దియా వర్గాలు తెలిపాయి. అయితే బదిలీ కోసమే కమిషనర్ సెలవులో వెళ్లారని, హైదరాబాద్‌కు చుట్టుపక్కల ఉన్న మున్సిపాలిటీల్లో పనిచేసేందుకు ఉత్సాహం చూపుతున్నారని తెలిసింది.


## రాష్ట్రస్థాయి పోటీలను
# ప్రారంభించిన ఎంపీ



ఉట్నూర్, : ఉట్నూర్ పట్టణంలోని కుమ్రం భీం(కేబీ) ప్రాంగణంలో గురుకులాల ఇంటర్ సొసైటీ లీగ్ రాష్ట్రస్థాయి పోటీలను ఖానాపూర్, బోథ్ లు వెడ్మ బొజ్జు, జాదవ్ అనిల్‌కుమార్‌తో కలిసి ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా జ్యోతిని వెలిగించడంతోపాటు విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. గ్రామాల్లోని ఆణిము త్యాలను వెలికి తీసేందుకే రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్వరలో గ్రామస్థాయి క్రీడలను ప్రోత్సహించేందుకు ఫిబ్రవరిలో సంసద్ ఖేల్ నిర్వహించనున్నామన్నారు. ఖానాపూర్ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. కేజీబీవీ, గురుకులాలను అప్‌గ్రేడ్ చేయాలని గురుకులాల డైరెక్టర్‌ను కోరారు. రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. జాదవ్ అనిల్ మాట్లాడుతూ.. బోథ్ నియోజకవర్గంలోని జాతర్ల గ్రామంలో కేసీఆర్ ప్రభు త్వం ఏర్పాటు చేసిన క్రీడాపాఠశాలలో కూడా రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించాలని కోరారు. అనంతరం ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్, ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమని పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకులాల డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి, మాజీ ఎంపీ నగేశ్, నాయకురాలు కుమ్ర ఈశ్వరీబాయి పాల్గొన్నారు.

# భారత్‌లో నానాటికీ కుంటుపడుతున్నవిద్యారంగం

## 14 ఏండ్లు పైబడినా ఎల్‌కేజీ స్థాయి చదువులే!



ప్రపంచానికి ఎంతో మంది మేధావులను అందించిన భారత్‌లో విద్యా రంగం నానాటికీ కుంటుపడుతున్నదా? ఈ ప్రశ్నకు అవుననే సమాధా నమే వినిపిస్తున్నది. దేశంలోని 14-18 ఏండ్ల యువతలో 86.8% మంది బడుల్లో చేరినప్పటికీ వారిలో 25 శాతం మంది తమ ప్రాంతీయ భాషల్లో కనీసం రెండో తరగతి పాఠ్యపుస్తకాలను కూడా అనర్గళంగా చదవలేకపోతున్నట్టు విద్యారంగ వార్షిక స్థితిగతుల నివేదిక(ఏఎస్ ఈఆర్-అసర్) వెల్లడించింది. దేశీయంగా 26 రాష్ట్రాల్లోని 28 జిల్లాల్లో ప్రథమ్ ఫౌండేషన్ సంస్థ ఈ సర్వేను నిర్వహించింది. మూడు అంకె లను ఒక అంకెతో భాగించలేని వారు 50 శాతానికి పైగా ఉన్నారు. కేవలం 43.3 శాతం విద్యార్థులు 3, 4 తరగతుల్లో వాడే ఈ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. కేవలం 57.3 శాతం విద్యార్థులు మాత్రమే ఇంగ్లిష్ పదాలను చదవగలుగుతున్నారని నివేదిక పేర్కొన్నది. 2022లో 14 ఏండ్ల వయస్కుల్లో 3.9% మంది, 18 ఏండ్లు లేదా అంతకంటే ఎక్కువ వయసున్న వారిలో 32.6% మంది అసలు విద్యాసంస్థల్లోనే చేరలేదని నివేదిక తేల్చింది. 11, 12 తరగతుల విద్యార్థుల్లో 55.7% మంది ఆర్ట్స్ అండ్ హ్యూమానిటీస్ స్ట్రీమ్‌ను ఎంచుకున్నట్టు తెలిపింది. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్) స్ట్రీమ్‌ను ఎంచుకునేందుకు యువతులు ఆసక్తి చూపడం లేదని, 2022లో కేవలం 28.1% మంది యువతులు, 36.3% మంది యువకులు 'స్టెమ్' స్ట్రీమ్‌లో చేరారని పేర్కొన్నది. 5.6% యువత మాత్రమే వృత్తి శిక్షణ లేదా సంబంధిత కోర్సుల్లో చేరినట్టు స్పష్టం చేసింది. కొవిడ్ సంక్షోభ సమయంలో చాలా కుటుంబాలు జీవనోపాధిని కోల్పోవడం వల్ల ఎంతో మంది పాత విద్యార్థులు బడుల నుంచి తప్పుకున్నారన్న వాదన నిరాధారమైనదని పేర్కొన్నది. 2022లో పాఠశాలల్లో చేరిన 6-14 ఏండ్ల పిల్లల శాతం గతంలో కంటే మెరుగుపడినట్టు వెల్లడించిం ది. 2010 సంవత్సరంలో 96.6, 2014లో 96.7, 2018లో 97.2 శాతంగా ఉన్న ఈ రేటు 2022లో 98.4 శాతానికి పెరిగినట్టు అసర్ వివరించింది. 17-18 ఏండ్ల మధ్య వయస్కుల్లో 23.9 శాతం విద్యా ర్థులు డ్రాపౌట్ అవుతున్నారు. సర్వేలో భాగంగా రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో విద్యార్థుల అభిప్రాయాలు సేకరించారు. పోలీస్, టీచర్, ఇంజినీర్, డాక్టర్%ౌా% భవిష్యత్తులో ఏమవుతామంటే అత్యధిక మంది నోటి నుంచే వచ్చే ఉద్యోగాల పేర్లు ఇవే. పోలీసు అవ్వాలని ఉన్నదని 4% మంది అమ్మాయిలు, 9.8% మంది అబ్బాయిలు ఆకాంక్ష వెలిబుచ్చారు. టీచర్ అవుతామన్న వారిలో అత్యధికంగా 15.5 శాతం అమ్మాయిలుంటే, 8.9 శాతం అబ్బాయిలున్నారు. ఇక డాక్టర్ 14.2 శాతం అమ్మాయిలుంటే, 4.4 శాతం అబ్బాయిలున్నారు.

# ప్లాస్టిక్ నిషేధం.. ఉత్తర్వులకే పరిమితం



వరంగల్ : వరంగల్ నగరంలో ప్లాస్టిక్ నిషేధం అమలు ఉత్తర్వులకే పరిమితం అయింది. ఎక్కడ చూసినా అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ప్రజలు కూడా విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. నిషేధాన్ని ఇటు వ్యాపారులు.. అటు వినియోగదారులు బేఖాతరు చేస్తున్నారు. రాష్ట్ర పర్యావరణ శాఖ కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న వరంగల్ నగరంలోనూ అమలుకు అధికారులు చిత్తశుద్ధి చూపడం లేదు. కాజీపేట, హనుమకొండ, వరంగల్ త్రినగరాల్లో కొందరు హోల్‌సేల్ వ్యాపారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను హైదరాబాద్, విజయవాడ నుంచి పెద్ద ఎత్తున తెప్పించి విక్రయిస్తున్నారు. వరంగల్ పాత బీటుబజారు, బట్టల బజారు, పిన్నావారివీధి, కాశీబుగ్గ, పోచమ్మమైదాన్, వరంగల్ స్టేషన్‌రోడ్, అండర్‌బ్రిడ్జి, హనుమకొండ ప్రాంతంలో కొత్తూరు జెండా, టైలర్ స్ట్రీట్, కుమార్‌పల్లి మార్కెటు, సుబేదారి, అదాలత్, కాజీపేట ప్రధాన కూడలిలోని దుకాణాల్లో బహిరంగంగానే ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, ఇతర వస్తువుల అమ్మకాలు జరుగుతున్నాయి. ఇతర నగరాల నుంచి ప్రతిరోజూ 20-25 టన్నుల ప్లాస్టిక్ వస్తువులు వరంగల్‌కు వస్తున్నట్లు అంచనా. దేశంలో సూరత్, వరంగల్ నగరాలను ప్లాస్టిక్ రహితంగా చేసేందుకు గత రెండేళ్ల క్రితం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు) తయారు చేసేందుకు దిల్లీ నుంచి వచ్చిన ప్రైవేటు సంస్థ రంగంలోకి దిగింది. రెండు, మూడు నెలల పాటు వరంగల్ నగరంలోనే మకాం వేసి ప్లాస్టిక్ అమ్మకాలు, వినియోగం, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, ప్రత్యామ్నాయ చర్యలు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. నగరంలోని 66 డివిజన్లలో రోజుకు 280-300 టన్నుల చెత్త వెలువడుతుంటే.. అందులో ప్లాస్టిక్ వ్యర్థాలు 40-60 టన్నులు ఉంటున్నట్లు గుర్తించారు. అందులో ఎక్కువ శాతం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు, పిల్లల తినుబండారాల ప్యాకెట్లు ఉ ంటున్నాయి. దీంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రీ సైక్లింగ్ (పున్వరినియోగం) కోసం రూ.2 కోట్లతో యంత్రాలు కొనుగోలు చేయాలని ప్రతిపాదించారు. నగరంలో ప్లాస్టిక్ అమ్మకాలు, వినియోగంపై నిరంతరం దాడులు నిర్వహించేందుకు గ్రేటర్ వరంగల్ ప్రజారోగ్య విభాగం నుంచి 10 మందితో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. మొదట్లో తనిఖీలు చేసి దుకాణాలు, హోటళ్లు, బేకరీలు, కిరాణం, ఇతర చిన్న వ్యాపారులకు జరిమానాలు విధించారు. రెండు లారీల ప్లాస్టిక్‌ను ఓ సిమెంటు పరిశ్రమకు తరలించేశారు. గతేడాది నుంచి ప్రత్యేక బృందం నిస్తేజంగా మారింది. కొందరు వ్యాపారుల నుంచి ప్రజారోగ్య విభాగం క్షేత్రస్థాయి ఉద్యోగులకు నెలవారీ మామూళ్లు అందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పది మంది ఒప్పంద ఉద్యోగులు పని చేయకుండానే జీతం పొందుతున్నట్లు తెలిసింది.

# ఓరుగల్లులో ఐటీ విస్తరణకు అడుగులు




వరంగల్: హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో రెండో అతి పెద్ద నగరం.. రవాణా, వాణిజ్య పరంగా అన్ని అనుకూలతలున్న ప్రాంతం.. ఐటీ రంగం విస్తరణకు బోలెడు అవకాశాలున్న వేదిక ఓరుగల్లు.. ఇక్కడ ఐటీ సేవల్ని విస్తరించాలని బుధవారం రేవంత్‌రెడ్డి.. విప్రో కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రిషద్ ప్రేమ్‌జీని కోరారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న 'ప్రపంచ ఆర్థిక వేదిక' సదస్సులో భాగంగా వీరు సమావేశమయ్యారు. ద్వితీయ శ్రేణి నగరాల్లో విప్రో సేవలు విస్తరించాలని.. ఇందుకు వరంగల్ నగరాన్ని పరిశీలించాలని రేవంత్‌రెడ్డి కోరడం శుభ పరిణామం. రాజధాని హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న ఓరుగల్లులో ఐటీ రంగ విస్తరణకు అడుగులు పడడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో హనుమకొండలోని మడికొండలో ఐటీ పార్కు నిర్మాణం జరిగింది. మూడు నాలుగు కంపెనీలు ముందుకొచ్చి భవనాలు నిర్మించి తమ సేవలను ప్రారంభించాయి. ఐటీ పార్కు ఏర్పాటుచేసిన మడికొండ ప్రాంతంలో పూర్తి స్థాయిలో వసతులు కల్పించకపోవడంతో ఆశించిన స్థాయిలో బహుళ జాతి కంపెనీలు రాలేదు. ఈ క్రమంలో ఇప్పటి ప్రభుత్వం ఐటీ రంగం విస్తరణకు ఓరుగల్లు వేదికగా అడుగులు వేయడం వల్ల భవిష్యత్తులో ఈ నగరం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉ ంది. ఐటీ సేవల్లో బహుళజాతి సంస్థ అయిన విప్రో సుమారు 167 దేశాల్లో తమ సేవలు అందిస్తోంది. హైదరాబాద్‌తోపాటు, బెంగళూరు, ముంబయి, మైసూరు, పుణె, తిరువనంతపురం తదితర నగరాల్లో ఇప్పటికే తమ కార్యాలయాలు ఏర్పాటుచేసి భారీ పెట్టుబడులు పెట్టి వేల సంఖ్యలో ఉద్యోగాలు కల్పించి సేవలు అందిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం మేరకు ముందుకొచ్చి ఓరుగల్లులో కార్యాలయం ఏర్పాటుచేస్తే కనీసం వెయ్యి మంది నిపుణులకు కొలువులు దక్కే అవకాశం ఉంది. నగర శివారులోని మడికొండలో టెక్‌మహీంద్రాతోపాటు, సైయెంట్ తదితర సాఫ్ట్‌వేర్ కంపెనీల ఏర్పాటుకు గత సర్కారు స్థలం ఇచ్చింది. అక్కడే మరిన్ని కంపెనీలను తీసుకురావాలని యోచించినా సమీపంలో డంపింగ్ యార్డు ఉ ండడంతోపాటు, ఐటీ ఉద్యోగులకు అనుకూలమైన వాతావరణం లేదు. ఈ క్రమంలో అక్కడ డంపింగ్ యార్డును తొలగించి ఐటీ కంపెనీల ఏర్పాటుకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించడమో లేదా నగర శివారుల్లో కనీసం 50 నుంచి వంద ఎకరాల భూసేకరణ చేపట్టి ఐటీ పరిశ్రమకు కేటాయించడమో చేయాలి. గత ప్రభుత్వం హనుమకొండ నగరం నడిబొడ్డునే భారీ ఐటీ టవర్‌ను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అంతలోనే ఎన్నికల కోడ్ రావడంతో ఆ ప్రతిపాదన అటకెక్కింది. ఈ క్రమంలో విప్రో రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానాన్ని మన్నించి కాకతీయుల రాజధానిలో కాలు మోపితే నగరంలో ఒక బహుళజాతి సంస్థ వచ్చినట్టు ఉంటుంది. తద్వారా మరిన్ని పెద్ద కంపెనీలు భవిష్యత్తులో వస్తాయి.

# ప్రభుత్వ దవాఖానలో విభేదాలు




విద్యానగర్, : జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ గత నెల 12న కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దవాఖాన అభివృద్ధి కమిటీ (హెచ్‌డీసీ) చైర్ పర్సన్‌గా ఉన్న ఆమె పలు విషయాలపై విచారణ జరపాలని కోరారు. 2022 జనవరి నుంచి హెచ్‌డీసీ సమావేశం నిర్వహించడం లేదని, హెచ్‌డీసీ నుంచి ఆమోదం పొందాల్సిన ఫైల్స్ తనకు రావడం లేదని, దవాఖానకు ప్రభుత్వం నుంచి వస్తున్న, హెచ్‌డీసీ నుంచి కొనుగోలు చేస్తున్న మందుల వివరాలు తనకు తెలుపడం లేదని, ప్రజాప్రతినిధులు ఫోన్ చేస్తే అధికారులు స్పందించడం లేదని, తదితర విషయాలపై విచారణ చేపట్టాలని ఆమె కోరారు. ఈ మేరకు కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా వైద్యాధికారి లలితాదేవిని విచారణ అధికారిగా నియమించి విచారణ చేయించారు. జడ్పీ చైర్‌పర్సన్ ఫిర్యాదుతోపాటు ఉన్నతాధికారులకు అందిన మరిన్ని ఫిర్యాదులపై విచారణాధికారి విచారణ చేసినట్టు తెలుస్తున్నది. దీంతో పలువురు వైద్యులు, సిబ్బంది పరస్పర ఆరోపణలు చేసుకున్నట్టు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో మరింత లోతుగా విచారణ జరిపినట్టు సమాచారం. దీంతో సంబంధిత సిబ్బంది అక్రమాలు బహిర్గతం కాగా, పూర్తి స్థాయి నివేదికను కలెక్టర్‌కు విచారణాధికారి సమర్పించినట్లు తెలుస్తున్నది. పరస్పర ఆరోపణలు చేసుకుంటున్న దవాఖాన వర్గాలు.. కలెక్టర్ చర్యలపై కూడా రకరకాలుగా చర్చిస్తున్నారు. అసలు కలెక్టర్‌కు చర్యలు తీసుకునే అధికారమే లేదని, నిబంధనల ప్రకారం ఆ అధికారం సంబంధిత కమిషనర్‌కు మాత్రమే ఉ ంటుందని ఓ వర్గం తమ వాదనను తెరపైకి తెచ్చినట్టు తెలుస్తున్నది. తమకు ఏమి కాదన్న ధీమా వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇదే సమయంలో కృష్ణప్రసాద్‌పై కమిషనర్ చర్యలు తీసుకుంటే. అదే స్థాయి హోదా ఉన్న మరో వైద్యురాలిపై మాత్రం ఇక్కడే ఎలా చర్యలు తీసుకుంటారని చర్చిస్తున్నట్లు తెలుస్తున్నది. దీంతో ఇప్పుడు కలెక్టర్ తీసుకున్న చర్యలు సైతం దవాఖాన వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ముున్ముందు ఇంకా ఎటువంటి పరిణామాలు తలెత్తుతాయో తేలనుండగా, రోగులకు సేవలందించాల్సిన దవాఖాన వైద్యులు, సిబ్బంది వర్గాలుగా విడిపోయి.. దవాఖానను రచ్చకెక్కించడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వ్యవస్థను చక్కదిద్దేందుకు ఉన్నతాధికారులు రంగంలోకి దిగాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నివేదిక ఆధారంగా కలెక్టర్ ఇప్పటికే పలువురు సిబ్బందిపై వేటు వేశారు. ఆ మేరకు కొంత మందిని డిప్యూటేషన్‌పై పంపగా, మరికొంత మందికి షోకాజ్ నోటీసులు, ఇంకొందరికి మెమోలు ఇచ్చారు. డీసీహెచ్ఎస్ కృష్ణప్రసాద్‌పై చర్యల కోసం వైద్య విధాన పరిషత్ కమిషనరేట్‌కు నివేదించారు. ఆ మేరకు డీసీహెచ్ఎస్‌గా కరీంనగర్‌లో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న ఆయనకు తిరిగి పెద్దపల్లిలో పోస్టింగ్ ఇస్తూ కమిషనరేట్ నుంచి ఆదేశాలు ఇచ్చారు. మిగతా వారిలో ఆర్ఎంవో జ్యోతికి మెమో ఇస్తూ జమ్మికుంటకు వర్క్ ఆర్డర్ ఇచ్చారు.

# జిల్లాలో పెరుగుతున్న క్షయ కేసులు



పాలకుర్తి : క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు చేపడుతున్నాయి. 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' పథకంలో క్షయ బాధితులను గుర్తించేందుకు కేంద్ర ఆరోగ్యశాఖ ఇంటింటి సర్వే చేపట్టింది. క్షయ కేసులు పెరిగినట్లు ఈ సర్వేలో గు ర్తించారు. గత రెండేళ్లుగా వైద్య సిబ్బంది గ్రామాల్లో వాహనాల్లో తిరు గుతూ గ్రామస్థులకు క్షయ, మధుమేహం, హెచ్ఐవీ, రక్తపోటు తదితర నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సాంకేతిక బృందం సభ్యులు కలిసి ఈ పరీక్షలు చేస్తున్నారు. బాధితులకు ఆర్థిక సాయం : కేంద్ర ప్రభుత్వం క్షయ బాధితులకు ప్రతినెలా రూ.500 చొప్పున అందజేస్తోంది. వైద్య పరీక్షల్లో వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ జరిగితేనే ఈ సాయం అందజేస్తున్నారు. రోగులు పౌష్టికాహారం తీసుకునేందుకు ఈ సొమ్మును వినియోగించుకోవాల్సి ఉంటుంది. జిల్లాలో సుమారు 627 మంది బాధితులకు నెలనెలా నగదు అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో 11 ఎండీఆర్ కేసులు ఉన్నాయన్నారు. వాహనం లోనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు: వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మూడు నెలలకోసారి ప్రత్యేక గ్రామాలను గుర్తించి క్షయ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. ప్రత్యేక వాహనంలో అమర్చిన అత్యాధునిక యంత్రంలో అనుమానితులకు తెమడ పరీక్షలు చేస్తున్నారు. కేవలం రెండు గం టల్లోనే పరీక్షల ఫలితాలు వస్తాయి. గతంలో క్షయ పరీక్షలు చేయిం చుకోవాలంటే జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది.

జిల్లాలో క్షయ రోగులను గుర్తించి మెరుగైన చికిత్స అందిస్తున్నాం. ఇటీవల నిర్వహించిన సర్వేలో సుమారు 822 మంది బాధితులను గుర్తించాం. వారందరికీ సరైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నా. గ్రామాల్లో తిరుగుతూ ప్రత్యేక వాహనంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నాం. వ్యాధిగ్రస్తులకు ప్రతి నెలా ఉచితంగా మందులతో పాటు రూ.500 అందజేస్తున్నాం. బాధి తులు ప్రణాళికాబద్ధంగా చికిత్స తీసుకుంటే కచ్చితంగా వ్యాధిని నయం చేయవచ్చు.

# సమీకృత పాలన సక్సెస్!



ఖమ్మం: ఒకేచోట పలు శాఖలతో కూడిన సమీకృత పాలన జిల్లాలో విజ యవంతమైంది. నూతన కలెక్టరేట్ ద్వారా సమస్యలు విన్నవించుకునేందుకు వచ్చే ప్రజలకు దూరాభారం తగ్గడమే కాక అధికారుల సమీక్షలకు సమయం కలిసొస్తోంది. గత ఏడాది జనవరి 18న జిల్లా కేంద్రానికి సమీపంలోని వి.వెంకటాయపాలెంలో నిర్మించిన నూతన కలెక్టరేట్(ఐడీఓసీ)లో ప్రజా పాలన ప్రారంభమైంది. ఒకే భవనంలోకి 31 శాఖలు రావడంతో అటు ప్రజలు, ఇటు అధికారులకు పనులు సులువవుతున్నాయి. కాగా, కొత్త కలెక్టరేట్ ప్రారంభించి గురువారంతో ఏడాది పూర్తికానుంది. రఘునాథ పాలెం మండలం వి.వెంకటాయపాలెం సమీపాన 20.10 ఎకరాల భూమిని సేకరించి రూ.53.20 కోట్లతో నూతన కలెక్టరేట్ నిర్మించారు. ఇందులో భూసేకరణకు రూ.21.76 కోట్లు వెచ్చించారు. మొత్తం 1,59,307 చదరపు అడుగుల్లో కలెక్టరేట్ నిర్మాణం జరగగా.. గ్రౌండ్ ఫ్లోర్ 53,940 చదరపు అడుగుల్లో, మొదటి అంతస్తు 50,874 చదరపు అడుగుల్లో, రెండో అంతస్తులో 54,493 చదరపు అడుగుల్లో నిర్మాణాలు ఉన్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో కలెక్టర్, అదనపు కలెక్టర్లు, డీఆర్ఓ చాంబర్లే కాక సమావేశ హాల్, ఎన్ఐసీ, వీడియో కాన్ఫరెన్స్, కలెక్టరేట్ ఉద్యోగుల విభాగాలు ఉన్నాయి. ఇక మొదటి అంతస్తులో స్టేట్ చాంబర్(మంత్రులు, అధికారులు వచ్చినప్పుడు ఉపయోగపడేలా), వీసీ హాల్, ఇతర శాఖలకు సంబంధించిన కార్యాలయాలు, రెండో అంతస్తులో వీసీ హాల్, ఇతర ప్రభుత్వ శాఖల కార్యాలయాలు కొనసాగుతున్నాయి. పార్కింగ్ షెడ్ లేక తొలి రోజుల్లో ఉద్యోగులు వాహనాలను పార్కింగ్ చేయడానికి ఇబ్బంది పడ్డారు. అయితే, రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కలెక్టర్ గౌతమ్ సోలార్ పార్కింగ్ షెడ్ ఏర్పాటు చేయించారు. పైన సోలార్ ప్యానళ్లతో షెడ్లు నిర్మిం చగా, కలెక్టరేట్‌కు సరిపడా విద్యుత్ ఉత్పత్తి కావడమే కాక ఉ ద్యోగుల వాహనాల పార్కింగ్ కష్టాలు తీరాయి. ఇక చిల్డ్రన్స్ ప్లే ఏరియా, అతిపెద్ద సమావేశ మందిరం, మినీ మీటింగ్ హాళ్లు, వీడియో కాన్ఫరెన్స్‌కు ప్రత్యేకంగా హాల్ ఈ కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఉన్నాయి.

# గుడిసెవాసులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి




కరీంనగర్: జగిత్యాలలో గుడిసెవాసులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివే యాలని, అరెస్టు చేసిన వారిని భేషరతుగా విడుదల చేయాలని సీపీఎం జాతీయ, రాష్ట్ర కమిటీల సభ్యులు జి.నాగయ్య, భూపాల్ డిమాండ్ చేశారు. కరీంనగర్ కోతిరాంపూర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జగిత్యాలలో 6 నెలలుగా సీపీఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరుపేదలు ప్రభుత్వ భూమి లో గుడిసెలు వేసుకొని, జీవిస్తున్నారని తెలిపారు. నిరుపయోగంగా ఉన్న ఈ స్థలంలో పేదలు గుడిసెలు వేస్తే తప్పేంటని ప్రశ్నించారు. పేదలు, సీపీఎం నాయకులపై అక్రమంగా కేసులు పెట్టి, జైల్లో వేయడాన్ని ఖం డిస్తున్నట్లు పేర్కొన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. జగిత్యాల పోలీసులు అత్యు త్సాహంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తూ పేదలపై దౌర్జన్యంగా వ్యవహరించారని ఆరోపించారు. అరెస్టు చేసినవారిని విడుదల చేయకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం సీపీఎం బృందం జైలు వద్దకు వెళ్లి, అరెస్టయిన నాయకులు తిరుపతి నాయక్, బాలకృష్ణ, సులోచన, రమేశ్, రజియా సుల్తానా తదితరులను పరామర్శిం చింది. రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకటరమణ,

జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకట రెడ్డి, గుడికందుల సత్యం, జి.బీమాసాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఎడ్ల రమేశ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ శివారులోని టీఆర్‌నగర్‌లో గుడిసెవాసులపై పోలీసులు దాడిని ఖండి స్తున్నామని సీపీఎం రాష్ట్ర నాయకుడు గీట్ల ముకుందరెడ్డి అన్నారు. జగి త్యాలలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బాలకృష్ణతోపాటు 20 మంది సీపీఎం నాయకులను రిమాండ్ చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో ఎంపీలు, లు ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జా చేస్తుంటే చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు పేదలపై తమ ప్రతాపం చూపిస్తున్నారని మండిపడ్డారు. సీపీఎం నాయకులను విడుదల చేయడంతోపాటు గుడిసెలను కూల్చిన స్థలంలోనే పేదలకు ఇళ్లు నిర్మించి, ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## దారికి అడ్డంగా వాలంటీరు ఇంటి నిర్మాణం




కణేకల్లు: మండలంలోని తుంబిగనూరు గ్రామ ఎస్సీ కాలనీ మహిళా వాలంటీరు అక్కమ్మ దారికి అడ్డంగా చేపట్టిన ఇంటి నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ కాలనీవాసులు రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు. గతంలోనే వాలంటీరు యత్నంపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఖాతరు చేయకుండా నిర్మాణానికి యత్నిస్తున్నట్లు తెలిపారు. నకిలీ పట్టాతో బుకాయిస్తూ.. రస్తా స్థలాన్ని ఆక్రమించి, అనుమతులు లేకుండా దౌర్జన్యంగా ఇంటి నిర్మాణానికి పునాదులు తీసి బేస్‌మట్టం వేసినట్లు వాపోయారు. పునాదులు తొలగించి కాలనీ వాసులకు రాకపోకలకు అనువుగా రస్తా ఉండేలా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు అంజలి, సురేష్, రామాంజినమ్మ, ముక్కన్న, దుగ్గన్న, నాగరాజు తదితరులు కోరారు. ఈ విషయమై తహసీల్దార్ రజాక్‌వలి వివరణ కోరగా, ఇంటి నిర్మాణం నిలుపుదల చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి తాఖీదులు జారీ చేసినట్లు చెప్పారు.

## పోషణ భారం.. పూటగడవడం గగనం!



సచివాలయం,: కనీస వేతనం, గ్రాట్యుటీ వంటి డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె నానాటికి బలోపేతం అవుతోంది. ఏ శాఖలోనూ జరగని విధంగా నలబై రోజుల సుదీర్ఘంగా నిరసన సాగుతోంది. వేతనాలు రాకపోవడం.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయకపోవడంతో అంగన్‌వాడీలు నానా అవస్థలు పడుతున్నారు. కుటుంబాల పోషణ భారంగా మారింది. రోజువారి జీవనమే కష్టమైంది. రోజూ నిరసనలో పాల్గొంటున్న సిబ్బందిని కదిపితే వారి వ్యథ అంతాఇంతా కాదు. రోజూ ఇంటి ఖర్చులకే అష్టకష్టాలు పడాల్సి వస్తోందంటూ కంటతడి పెడుతున్నారు. పిల్లల చదువులు, ఫీజులు, నిత్యావసర సరకులు, ఇంటి అద్దెలు.. ఇలాంటి వాటికి డబ్బులు చాలక నరకయాతన అనుభవిస్తున్నారు. అనంత, శ్రీసత్య సాయి జిల్లాల పరిధిలో 9 వేల మందికిపైగా అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకులు ఆందోళనలో ఉన్నారు. ఇప్పటికే ఒకటిన్నర నెల వేతనాన్ని కోల్పోయారు. పుండుమీద కారం చల్లినట్లుగా.. ఎస్మా, షోకాజ్ నోటీసులు అంటూ ప్రభుత్వం బెదిరింపు ధోరణికి ఒడిగట్టింది. తినడానికే తిండిలేక ఇక్కట్లు పాలైన సిబ్బందిని మరింత వేధింపులకు గురి చేస్తోంది. ఈ క్రమంలో కొందరు అంగన్‌వాడీల జీవనవేతలు..

## టిడ్కో భవనాల్లో దొంగలుపడ్డారు..



పుట్టపర్తి,:తాము అధికారంలోకి వస్తే ప్రతి నిరుపేదకు సొంతింటి కల సాకారం చేస్తామని ప్రతిపక్ష నేత హెూదాలో జగన్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక నిరుపేదల కోసం నిర్మిస్తున్న టిడ్కో సామూహిక భవన నిర్మాణ పనులన్నిటినీ నిలిపివేశారు. బిల్లులు చెల్లించకపోవడంతో గుత్తేదారులు పనులు ఆపేశారు. భద్రతా సిబ్బందికి వేతనాలు సక్రమంగా ఇవ్వకపోవడంతో వారు విధులు గాలికి వదిలేశారు. నిర్మాణాల్లో నాలుగున్నరేళ్లలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయకుండా అటకెక్కించడంతో అంతటా పిచ్చి మొక్కలు పెరగడం, పర్యవేక్షణలేక అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయి. గుత్తేదారులు, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఎవరికి కావాల్సిందివారు తీసుకెళుతున్నారు. ఇనుము, కంకర, ఇసుక, నిర్మాణ సామగ్రి ఇలా.. ఏది దొరికితే అది పట్టుకెళుతున్నా పట్టించుకునే నాథులే కరవయ్యారు. అధికార పార్టీ నేతల అండతోనే కొందరు ఇనుము, ఇతర సామగ్రి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. కనీసం అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసిన దాఖలాలు కూడా లేవు.వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడి నిర్మాణాలు అక్కడే అర్ధాంతరంగా నిలిచిపోయాయి. తెదేపా హయాంలో పుట్టపర్తిలో 432, కదిరిలో 1,104, హిందూపురంలో 1,200, ధర్మవరంలో 1,448 చొప్పున టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఇందులో ధర్మవరంలో మినహా అన్నిచోట్లా నిర్మాణ సామగ్రి దొంగలపాలవుతోంది. వైకాపా వచ్చాక.. తెదేపాపై కక్షతో పనులు అటకెక్కించారు.ఇనుము, కంకర, ఇసుక, నిర్మాణ సామగ్రి ఇలా.. ఏది దొరికితే అది పట్టుకెళుతున్నా పట్టించుకునే నాథులే కరవయ్యారు. అధికార పార్టీ నేతల అండతోనే కొందరు ఇనుము, ఇతర సామగ్రి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. గుత్తేదారులు నిల్వ చేసుకున్న ఇనుము, కంకర, ఇసుకతో పాటు సామగ్రిని దొంగలు మాయం చేస్తున్నారు. నిర్మాణంలో ఉన్న ఇనుప కడ్డీలు తొలగించి తీసుకువెళుతున్నారు. వాటివైపు కన్నెత్తి చూసే నాథులే లేకపోవడంతో.. చోరీల పరంపర యథేచ్ఛగా సాగుతోంది.

# నాలుగేళ్లలో 2300 కిమీ - అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్..

భారతదేశంలో రోడ్డు, రవాణా వ్యవస్థ రోజు రోజుకి విస్తరిస్తోంది. కేంద్ర నితిన్ గడ్కరీ జాతీయ రహదా రుల అభివృద్ధికి కావలసిన అన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీనికి దేశంలోని రాష్ట్రాలు కూడా సహకరిస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచంలోనే అతిపెద్ద రోడ్ నెట్‌వర్క్ కలిగిన దేశాల జాబితాలో భారత్.. చైనాను అధిగమించిందని 'ది వరల్డ్ ర్యాంకింగ్' నివేదిక ద్వారా తెలుస్తోంది. జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా జాతీయ రహదారుల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2019 నుంచి 2023 వరకు రాష్ట్రంలో 2300 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగింది. 2014 నుంచి 2018 వరకు జరిగిన జాతీయ రహదారుల నిర్మాణంతో (1713 కిమీ) పోలిస్తే 2019-23 వరకు జరిగిన రోడ్డు నిర్మాణం 587 కిమీ ఎక్కువగా ఉంది. కేంద్ర జాతీయ రహదారులు, రవాణా శాఖ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించే రహదారుల్లోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన సమర్ధతను నిరూపించుకుంది. రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధికి వరుసగా గతేడాది కూడా కేంద్రం నుంచి రికార్డు స్థాయిలో నిధులను సాధించింది. 2022-23 వార్షిక ప్రణాళికలో రాష్ట్రానికి రూ.12,130 కోట్లు రాబట్టింది. కేంద్ర ప్రభుత్వం ఏటా ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో వార్షిక ప్రణాళిక కింద ఆమోదించిన నిధులతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రహదారుల ప్రాజెక్టులను పరిశీలిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ పనితీరు పట్ల సంతృప్తి చెందితేనే ఆ



మేరకు ఆర్థిక సంవత్సరం ఆఖరులో నిధులు మంజూరు చేస్తుంది. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వ పనితీరుతో పూర్తి సంతృప్తి చెందినందున రికార్డు స్థాయిలో వార్షిక ప్రణాళిక నిధులను కేంద్రం మంజూరు చేసింది. ఉత్తరప్రదేశ్ తర్వాత అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌కే నిధులు మంజూరు చేయడం విశేషం. 2014-18తో పోలిస్తే.. జాతీయ రహదారుల నిర్మాణం చాలా వేగంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, జిల్లా - మండల కేంద్రాలను అనుసంధానించే రహదారులను వేగంగా అభివృద్ధి చేసే దిశగా జగన్ గవర్నమెంట్ చర్యలు తీసుకుంటోంది.

## సకాలంలో వైద్యం అందక గాల్లో కలుస్తోన్న ప్రాణాలుపట్టించుకోని మంత్రులు, ఎంపీలు, లు

చిత్తూరు: జిల్లాలో జాతీయ రహదారులు అధికంగా ఉన్నాయి. ప్రయాణాలు పెరిగాయి. వాహనాల వేగమూ ఎక్కువైంది. ఈ నేపథ్యంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో మనుషుల ప్రాణాలు గాల్లో కలవడం, శాశ్వత అంగ వైకల్యం సంభవించడం వంటి ఘటనలు నిత్యకృత్యమయ్యాయి. రెప్పపాటులో జరుగుతున్న ప్రమాదాలు కుటుంబాలను అతలాకుతలం చేస్తున్నాయి. అదే గాయపడ్డ వ్యక్తికి సకాలంలో ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుంచి గట్టెక్కించవచ్చు. ఇందుకు ట్రామా కేర్ కేంద్రాల ఏర్పాటు ఎంతో ఆవశ్యకం. అందులో నిపుణులైన వైద్యులను నియమిస్తే బాధితుడు త్వరగా కోలుకుని సాధారణ జీవితాన్ని గడపటానికి అవకాశం ఉంటుంది. ఇంతటి కీలకమైన కేంద్రాల ఏర్పాటు జిల్లాలో ప్రతిపాదనల దశకే పరిమితమైంది. ఈ అంశంపై ముగ్గురు మంత్రులు, ఇద్దరు ఎంపీలు, అధికార పార్టీ లు ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదు. జిల్లాలో ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలన్నా జాతీయ రహదారులే ఆధారం. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న చిత్తూరు- తచ్చూరు, బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ వే మినహా చిత్తూరు- తిరుపతి, చెన్నై- బెంగళూరు, కడప- చెన్నై, కర్నూలు- రాణిపేట తదితర రోడ్లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో వాహనదారులు గమ్యస్థానం చేరుకోవడానికి అధిక వేగంతో వెళుతున్నారు. వాహనాలు అదుపు తప్పడం, ముందు వెళుతున్న వాహనాన్ని ఢీ కొడుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతినెలా సుమారు 30 మంది వరకు ప్రాణాలు కోల్పోతుండగా దాదాపు 60- 70 మంది క్షతగాత్రులవుతున్నారు. వీటితోపాటు మంటలు అంటుకోవటం, ప్రమాదవశాత్తు ఇంటి మీద నుంచి కింద పడటం లాంటి సందర్భాల్లో ట్రామా సేవలు ఎంతో అవసరం. నెల్లూరు



మళ్లించినా కళ్లప్పగించి..: గతంలో జిల్లా వైద్యశాలకు ట్రామా కేర్ కేంద్రం మంజూరు కాగా నెల్లూరులోని ప్రజాప్రతినిధులు అక్కడికి మళ్లించుకున్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో నగరి, పలమనేరు, కుప్పం ప్రాంతీయ ఆసుపత్రుల్లో ట్రామా కేర్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. తర్వాత ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పుడైనా ప్రజాప్రతినిధులు స్పందిస్తే జిల్లా కేంద్రంలోనైనా ట్రామా కేర్ కేంద్రం మంజూరయ్యే అవకాశం ఉంది. ఒక్కటీ లేక..: జిల్లావ్యాప్తంగా ట్రామా కేంద్రం ఒక్కటి కూడా లేదు. డీఆర్సీ, జడ్పీ సర్వసభ్య సమావేశాల్లో ప్రజాప్రతినిధులు ఈ అంశంపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారే తప్ప ప్రభుత్వంపై ఏమాత్రం ఒత్తిడి చేయడంలేదు. దీంతో జిల్లా, ప్రాంతీయ, సామాజిక ఆసుపత్రుల్లో నామమాత్రంగా చికిత్స చేసి పంపిస్తున్నారు. మరింత మెరుగైన వైద్యానికి తిరుపతి, వేలూరుకు వెళ్లాల్సి వస్తోంది. కుప్పం వాసులు

# అరటి తోట ధ్వంసం.. రూ.40 లక్షల నష్టం

కర్నూలు : నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం కడమలకాల్వ గ్రామంలో ఆరెకరాల పొలంలోని అరటి తోటను అధికార పార్టీ నేతలు సుమారు 30 మంది ధ్వంసం చేశారు. ఈ ఘటన బాధితుడు ఖాద్రి రమణగౌడ్ మాట్లాడుతూ తాను రామసుబ్బయ్య దగ్గర 2022లో మూడేళ్ల కాలానికి ఆరెకరాలు కౌలుకు తీసుకున్నట్లు చెప్పారు. కౌలు ఒప్పందం 2025 ఏప్రిల్ నెలాఖరు వరకు ఉందని.. కౌలుకు ఇచ్చిన కొద్ది రోజులకే రామసుబ్బయ్య ఆ పొలాన్ని బగ్గి వీరారెడ్డి, మేకల పావని అనే వారికి ఒక్కొక్కరికి మూడెకరాల చొప్పున అమ్మేశారని చెప్పారు. పొలాన్ని కొనుగోలు చేసిన వీరారెడ్డి, పావనిలు పొలాన్ని ఖాళీ చేయాలని తనను కోరారని.. కౌలు సమయం ఉందని, అరటి పంట కోసం భారీగా పెట్టుబడి పెట్టానని చెప్పడంతో కొద్దిరోజులు నిరీక్షించారని చెప్పారు. కౌలు సమయం పొడిగించాలని, గుత్త చెల్లిస్తానని చెప్పినా వారు నిరాకరించంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించానని తెలిపారు. ఈ క్రమంలోసుమారు 30 మంది వ్యక్తులు ఆరెకరాల్లోని పంటను ధ్వంసం చేశారని.. రూ.40 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా బాధిత రైతు, ప్రస్తుత భూయజమాని ఇద్దరూ వైకాపాకు చెందిన వారే కావడం గమనార్హం. గతంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు పొలంలో కరెంటు పెట్టి తనను చంపేందుకు ప్రయత్నించారని రమణగౌడ్ ఆరోపించారు. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్తు వైరును పొలంలో పెట్టారని... చూసుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. సోమవారం కొందరు పంట ధ్వంసం చేస్తుండగా తన కుమారుడు వారిని చూశారని.. పొలంలోకి అడుగుపెడితే పీక కోయండంటూ కొందరు అరవడంతో



భయపడి అక్కడి నుంచి వచ్చేశారని ఆరోపించారు. పంట ధ్వంసం చేశారంటూ ఫిర్యాదు పత్రం రాసి బండి ఆత్మకూరు పోలీసులకు ఇస్తే వారు కనీసం తీసుకోలేదని రమణగౌడ్ ఆరోపించారు. ఇది సివిల్ వివాదమని, న్యాయస్థానానికి వెళ్లి తేల్చుకోవాలని సూచించారంటూ కన్నీరుమున్నీరయ్యారు. చట్టబద్ధంగా అగ్రిమెంటు రాసుకుని, కౌలు కార్డు కూడా తీసుకుని, ఇ-క్రాప్‌లోనూ తాను కౌలుకు తీసుకున్నట్లు రాయించుకుని సాగు చేస్తున్నానని చెప్పారు. పంట మొత్తం ధ్వంసమై తీవ్రంగా నష్టపోయినా పోలీసులు నిందితులపై కేసు నమోదు చేయలేదని చెప్పారు. దీనిపై బుధవారం ఎస్పీని ఆశ్రయిస్తానని పేర్కొన్నారు. ఈ విషయమై బండి ఆత్మకూరు ఎస్సై మల్లికార్జున మాట్లాడుతూ కౌలు పొడిగింపు వివాదం ఇప్పటికే న్యాయస్థానంలో ఉందని.. అందుకే ఈ విషయాన్ని న్యాయస్థానంలోనే తేల్చుకోవాలని చెప్పామన్నారు.

# నిధులొచ్చేనా... నష్టం పూడేనా?



తిరుపతి: ఒండేళ్ల కిందట నవంబరులో కురిసిన భారీ వర్షానికి జిల్లా పరిధిలోని కల్వర్టులు, రహదారులు పెద్ద ఎత్తున దెబ్బతిన్నా తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టారు. మిగ్‌జాం తుపానుకు జిల్లా వ్యాప్తంగా రహదారులకు రూ.391.77 కోట్ల మేరకు నష్టం వాటిల్లినట్లు అంచనా. తిరుపతి డివిజన్ పరిధిలో 62, గూడూరు డివిజన్ పరిధిలో 88 రహదారులు, ఆరు కల్వర్టులు దెబ్బతిన్నాయి. కొన్నిచోట్ల రహదారులు కొట్టుకుపోయాయి. ఈసారైనా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇచ్చి ప్రయాణ నరకాన్ని నివారించాలని ప్రజలు కోరుతున్నారు. రహదారుల నిర్మాణానికి సంబంధించి అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించినా ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతోంది. రెండేళ్ల కిందట దెబ్బతిన్న కల్వర్టులు, హైలెవల్ వంతెనలు, రహదారుల నిర్మాణానికి రూ.166.53 కోట్లు ఖర్చవుతుందని అంచనావేసి ప్రభుత్వానికి నివేదించినా ఫలితం లేకుండాపోయింది. ఇప్పటికీ తాత్కాలిక వంతెనలపైనే వాహనదారులు ప్రయాణించాల్సిన దుస్థితి. ఇవి ప్రమాదకరంగా ఉండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. తాత్కాలికంగా చేపట్టిన పనులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయడంలేదు. దీంతో పనులు చేపట్టేందుకు గుత్తేదారులు వెనుకాడుతున్నారు. ప్రభుత్వం రెండేళ్ల కిందట దెబ్బతిన్న వంతెనలతోపాటు మరమ్మతులు చేయాల్సిన వాటికి నిధులు విడుదల చేస్తే వాహనదారులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. మిగ్‌జాం తుపాను కారణంగా జిల్లా వ్యాప్తంగా భారీ నష్టం వాటిల్లింది.

## రైళ్ల రద్దుతో కష్టాలు రెండింతలు



అనంతపురం:సెలవులు పూర్తి చేసుకొని విద్యార్థులు బడులదారి పట్టారు. ఉద్యోగులు విధులకు బయలుదేరారు. విద్యార్థులు, ఉద్యోగులు నగరాలకు చేరుకునే క్రమంలో అనంతపురం రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ అమాంతం పెరిగింది. రిజర్వేషన్ లభించకపోయినా సాధారణ టికెట్లు తీసుకొని తమ ప్రయాణాలను సాగించారు. డబ్లింగ్ పనులతో ఉన్న రైళ్లలో కొన్ని రద్దు కావడంతో నడుస్తున్న రైళ్లలో ఇరుకు బోగీలలో ప్రయాణాలు సాగించారు. మూడు రోజుల నుంచి రైల్వేస్టేషన్‌లో రద్దీ కొనసాగుతోంది. ఆదివారం మరింత పెరిగింది. అనంతపురం నుంచి విజయవాడ, హైదరాబాద్ వైపు వెళ్లే రైళ్లలో రద్దీ అధికంగా ఉంది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది ఎలాంటి ప్రత్యేక రైళ్లు నడపలేదు. బెంగళూరు- ధర్మవరం మధ్య డబ్లింగ్ పనులు జరుగుతుండటంతో వారాంతపు రైళ్లు కొన్నింటిని రద్దు చేశారు. యశ్వంతపూర్- కాచిగూడ(17603/04) రైలు కూడా ధర్మవరం- కాచిగూడ మధ్య నడుపుతున్నారు. కొంత హైదరాబాద్‌కు వెళ్లే ప్రయాణికులకు సీట్లు లభిస్తున్నాయి. యశ్వంతపూర్- మచిలీపట్నం మధ్య నడిచే కొండవీడు ఎక్స్‌ప్రెస్ (17211/12) రైలు రద్దు కావడంతో విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. బెంగళూరు- విజయవాడ మధ్య నడిచే ప్యాసింజర్ రైలు లేకపోవడంతో ప్రయాణికుల కష్టాలు మరింతగా పెరిగాయి. సాధారణ రోజుల్లో రిజర్వేషన్ లేకుండా సుమారుగా 1,200 నుంచి 1500 మంది ప్రయాణాలు సాగిస్తారు. ఇవి కాకుండా రిజర్వేషన్ బోగీలలో వీటికి 4 రెట్లు అధికంగా రాకపోకలు సాగించారు. మూడురోజులుగా ఈ సంఖ్య బాగా పెరిగింది.

## 400 మంది తెదేపాలో చేరిక



గోకవరం,: గోకవరం సొసైటీ (ఎల్ఎస్‌సీఎస్) ఛైర్మన్ గాజింగం సత్తిబాబు తన అనుచరులు 400 మందితో కలిసి తెదేపాలో చేరడంతో మరింత బలం వచ్చిందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ అన్నారు. కృష్ణునిపాలెంలోని గోపికృష్ణ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సత్తిబాబు, ఆయన అనుచరులకు నెహ్రూ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రెండుసార్లు గా గెలిచి, ఒకసారి గా, ఎంపీగా పనిచేసిన వైకాపా ఇన్‌ఛార్జి తోట నరసింహం నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పగలరా అని ప్రశ్నించారు. తనను గా గెలిపిస్తే నాలుగు మండలాల్లో నాలుగు పరిశ్రమలు తెచ్చి నాలుగు వేల మంది యువతకు ఉపాధి కల్పిస్తానన్నారు. విశ్వవిద్యాలయం, సాగునీటి ప్రాజెక్టులను తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం నెహ్రూ, సత్తిబాబులను పార్టీ నాయకులు భారీ గజమాలతో సత్కరించారు. తెదేపా కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రూ.34కోట్ల విలువైన పనుల్లో డోలాయమానం

పి.గన్నవరం,: నియోజకవర్గంలో ప్రజలకు రక్షిత మంచినీరు అందించేందుకు మంజూరైన జల్‌జీవన్‌మిషన్ నిధులు రూ.34కోట్లతో చేపట్టే పనుల్లో డోలాయమాన పరిస్థితి నెలకొంది. రెండో విడతగా పనులు చేసేందుకు నిధులు మంజూరయ్యాయి. టెండరు ఖరారు కావడం గుత్తేదారుడు అగ్రిమెంట్ రాయటం వంటి ప్రక్రియ పూర్తయినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో పనులు చేపట్టేందుకు గుత్తేదారుడు సిద్ధంగా ఉన్నారు. అయితే ఇటీవల నియోజకవర్గంలో చోటుచేసుకున్న తాజాపరిణామాలతో పనులు ప్రారంభించే విషయంలో ఎవరికి చెప్పాలి... చెబితే ఎలాంటి పరిణామాలు వస్తాయనే మీమాంసలో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు ఉన్నట్టు తెలిసింది. ఇప్పటి వరకు గుత్తేదారులు, అధికారులు కొండేటి చిట్టిబాబును సంప్రదించేవారు. కాగా పి.గన్నవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా జడ్పీఛైర్మన్ వేణుగోపాలరావును ప్రకటించిన విషయం తెలిసిందే. తాజారాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇద్దరు ప్రజాప్రతినిధులకు సరైన ప్రాధాన్యం ఇవ్వకపోతే వారు ఎలా స్పందిస్తారనే సందేహం సదరు ఇంజినీరింగ్ శాఖ అధికారుల్లో నెలకొంది. ఇప్పటికే ఒక ప్రజాప్రతినిధికి సంబంధింత పనులు మంజూరైన విషయాన్ని ఆ అధికారులు తెలియజేసిన సందర్భంలో భవిష్యత్తులో ఎన్నికల కోడ్ వస్తే పనులు ప్రారంభించేందుకు వీలుండదు కాబట్టి పనులు చేసుకుంటూ ముందుకెళ్లాలని ఆయన తన అభిప్రాయాన్ని స్పష్టం చేసినట్టు తెలిసింది. ఇదే విషయాన్ని ఇంకో ప్రజాప్రతినిధికి తెలియజేయాల్సి ఉంది. ఆయన నుంచి ఏ విధమైన సమాధానం వస్తుందోనంటూ అధికారులు డోలాయమాన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పనులు మొదలుపెట్టాలంటే శంకుస్థాపన కార్యక్రమాలు ఏర్పాటుచేసి శిలాఫలకాలను ఆవిష్కరింపజేయాలి. నియోజకవర్గంలో మంజూరైన రూ.34కోట్ల విలువైన పనుల్లో పి.గన్నవరం మండలంలో రూ.10కోట్లు, అంబాజీపేట మండలంలో రూ.10కోట్లు, అయినవిల్లి మండలంలో రూ.5కోట్లు, మామిడికుదురు మండలంలో రూ.9కోట్లు ఉన్నాయి.



# సీనియర్ సిటిజెన్స్‌కు బంపర్ ఆఫర్..
# ఈ బ్యాంకుల్లో భారీగా పెరిగిన ఎఫ్‌డీ వడ్డీ రేట్లు

సురక్షిత పెట్టుబడి పథకాలలో అత్యంత ప్రజాదరణ పొందినవి ఫిక్స్‌డ్ డిపాజిట్లు. వీటిల్లో కచ్చితమైన రాబడితో పాటు అధిక వడ్డీ వస్తుండటంతో అందరూ వీటిల్లో పెట్టుబడులు పెడుతున్నారు. అయితే ఈ పథకంలో వడ్డీ రేట్లు అన్ని చోట్ల ఒకే రకంగా ఉండవు. ఒక్కోచోట ఒక్కో రకమైన వడ్డీరేట్లు ఉంటాయి. కొన్ని బ్యాంకులు అధిక వడ్డీ రేట్లు ఇస్తున్నాయి. ముఖ్యంగా సీనియర్ సిటీజెన్స్ కు ఎక్కువ వడ్డీని ఆఫర్ చేస్తున్నాయి. ఈ క్రమంలో కొన్ని బ్యాంకులు తమ ఫిక్స్ డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ), కర్ణాటక బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్‌లు వడ్డీ రేటును పెంచాయి. సీనియర్ సిటిజన్‌లు గరిష్టంగా వీటిని పొందవచ్చు 8.25 శాతం. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇవి.. 2024 జనవరి 15న రేట్ రివిజన్ తర్వాత బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు గరిష్టంగా 7.75 శాతం పొందవచ్చు. అంటే ఇది సీనియర్లకు కనీసం 50 బేసిస్ పాయింట్ల అదనపు రేట్లను అందిస్తుంది. ఒక సంవత్సరం నుంచి రెండు సంవత్సరాల కంటే తక్కువ వరకు, ఇది సీనియర్లకు 7.35 శాతం, రెండు సంవత్సరాల నుంచి మూడు సంవత్సరాల వరకు 7.75 శాతం, మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల వరకు 7.15 శాతం అందిస్తుంది. ఐదు సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల వరకు 7.50 శాతం, ప్రత్యేక 399 రోజుల పదవీకాలం లేదా బరోడా తిరంగా ప్లస్ డిపాజిట్ స్కీమ్లో అయితే 7.65 శాతం పొందవచ్చు. 2024, జనవరి 19న ఈ రేట్లను సవరించింది. సీనియర్ సిటిజన్‌లకు గరిష్టంగా 7.75 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్‌లకు (80 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు) 8.00 శాతం ఆఫర్ చేస్తోంది. ఇది ఒక సంవత్సరానికి 7.25 శాతం, 398 రోజుల ఎఫ్డీలకు ఒక సంవత్సరం, 399 రోజులకు 7.75 శాతం, 400 రోజుల నుంచి 10 సంవత్సరాల వరకు అన్ని పదవీకాలాలకు 6.50 శాతం అందిస్తుంది. సీనియర్ సిటిజన్లకు అందుబాటులో ఉన్న రేట్ల కంటే సూపర్ సీనియర్లు 0.25 శాతం అదనంగా పొందుతారు. దీని ప్రకారం ఒక సంవత్సరం నుంచి 398 రోజులకు 7.50 శాతం, 399 రోజులకు 8.00 శాతం, 399 రోజుల నుంచి 10 సంవత్సరాల కంటే ఎక్కువ ఎఫ్డీలకు 6.75 శాతం లభిస్తోంది. ఈ బ్యాంకు ఈనెలలో రెండో సారి వడ్డీ రేటును సవరించింది. తాజా సవరణ తర్వాత, సీనియర్ సిటిజన్లకు అత్యధికంగా 7.75 శాతం అందిస్తుంది. ఒక సంవత్సరం నుంచి రెండేళ్ల ఎఫ్‌డీలకు 7.35 శాతం, రెండేళ్ల నుంచి ఐదేళ్లకు పైబడిన డిపాజిట్లకు 6.90 శాతం, ఐదేళ్ల నుంచి 10 సంవత్సరాలకు పైబడిన వాటికి 6.30 శాతం. వీటిలో ఒక సంవత్సరం కంటే ఎక్కువ ఐదు సంవత్సరాల ఎఫ్డీల వరకు సీనియర్‌లకు అందించే అదనపు 0.40 శాతం, ఐదు సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల ఎఫ్డీల వరకు అదనంగా 0.50 శాతం ఉన్నాయి. 375 రోజుల నుంచి 444 రోజుల ప్రత్యేక ఎఫ్డీల కోసం, ఇది వరుసగా 7.50 శాతం, 7.65 శాతం అందిస్తుంది. ఈ బ్యాంకు 2024, జనవరి 17న వడ్డీ రేట్లను సవరించింది. సీనియర్లకు అత్యధికంగా 7.75 శాతం ఆఫర్ చేసింది. ఒక సంవత్సరం నుంచి రెండు సంవత్సరాల ఎఫ్డీలకు ఇది 7.30 శాతం (375 రోజులు, 444 రోజులు మినహా), రెండు సంవత్సరాల నుంచి మూడు సంవత్సరాల లోపు వరకు 7.50 శాతం, మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల వరకు 7.00 శాతం, ఐదు సంవత్సరాల నుంచి



10 సంవత్సరాలకు పైగా ఉన్న డిపాజిట్లకు 6.75 శాతం ఉంటుంది. కాల్ చేయదగిన ఎఫ్డీలు అని పిలువబడే 375 రోజులు, 444 రోజుల ప్రత్యేక పదవీకాల ఎఫ్డీ కోసం, ఇది సీనియర్ సిటిజన్‌లకు వరుసగా 7.60 శాతం, 7.75 శాతం అందిస్తుంది. ఈ ప్రత్యేక ఎఫ్డీలు మార్చి 31 వరకూ ఓపెన్ అయి ఉంటాయి. సీనియర్ సిటిజన్లు 500 రోజుల ఎఫ్డీలపై గరిష్టంగా 8.25 శాతం పొందవచ్చు. బ్యాంక్ జనవరి 17, 2024న రేట్లను సవరించింది. ఒక సంవత్సరానికి 7.30 శాతం, 13-నెలల కంటే తక్కువ ఎఫ్‌డీలకు 13 నెలలకు 7.80 శాతం నుంచి 499-రోజుల ఎఫ్‌డీలకు, 500-రోజుల ఎఫ్‌డీలకు 8.25 శాతం రేటును అందిస్తోంది. 501 రోజుల నుంచి 21 నెలల వరకు, వడ్డీ 7.80 శాతం, 21 నెలల నుంచి మూడు సంవత్సరాల కంటే తక్కువ వరకు, ఇది 7.55 శాతం, మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల కంటే తక్కువ కాలానికి 7.50 శాతం, ఐదు సంవత్సరాలు అంతకంటే ఎక్కువ కాలానికి 7.25 శాతం అందిస్తుంది.

## శరీరంలో పొటాషియం లోపిస్తే ఏమి అవుతుందో తెలిస్తే షాక్ అవుతారు




మనం ప్రతి రోజు తీసుకొనే ఆహారంలో ఎన్నో విటమిన్స్,మినరల్స్ ఉంటాయన్న సంగతి మనకు తెలిసిందే.అలాంటి ముఖ్యమైన పోషకాల్లో పొటాషియం కూడా ఒకటి. ఈ పొటాషియం అనేది మన శరీరంలో కండరాల కదలికలకు, నరాలు ఆరోగ్యంగా ఉండాలన్నా, ద్రవాలు నియంత్రణలో కీలకమైన పాత్రను పోషిస్తుంది.ఈ రోజుల్లో సరైన పోషకాహారం తీసుకోకపోవటం వలన చాలా మందిలో పొటాషియం లోపం వస్తుంది. అసలు పొటాషియం లోపిస్తే ఏమి జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం. నీరసం,అలసట ఎక్కువగా తరచుగా అనిపిస్తూ ఉంటే పొటాషియం లోపించిందని గుర్తించాలి. రక్తంలో పొటాషియం స్థాయిలు తగ్గితే కండరాలు బలహీనంగా మారి అలసట కలుగుతుంది.ఏ పని చేయాలన్న నిస్సత్తువుగా ఉండి ఆసక్తి అనేది అసలు ఉండదు. రక్తంలో పొటాషియం లోపించటం వలన కండరాలు బలహీనం అయ్యి విపరీతమైన నొప్పులు వస్తాయి. జీర్ణ వ్యవస్థ పనితీరు మందగించి తీసుకున్న ఆహారం సరిగా జీర్ణం కాక గ్యాస్, అసిడిటీ, మలబద్దకం వంటి సమస్యలు ఉత్పన్నం అవుతాయి. రక్తంలో పొటాషియం లోపించినప్పుడు ఆ ప్రభావం గుండె మీద కూడా పడుతుంది.గుండె కొట్టుకొనే విధానంలో హెచ్చుతగ్గులు ఉంటాయి.ఇది గుండె సమస్యలకు దారి తీస్తుంది.

# పన్ను ఆదా ప్రయోజనాన్ని ఇచ్చే ఫండ్స్

ఆర్థిక సంవత్సరం ఆరంభం నుంచే పన్ను ఆదా పథకాల్లో ఇన్వెస్ట్‌మెంట్ ప్రారంభించడం మంచి ఆలోచన అవుతుంది. ఎందుకంటే ఆర్థిక సంవత్సరం ముగింపునకు వచ్చే సరికి ప్రణాళిక మేరకు పెట్టుబడులు సులభంగా పూర్తి చేసుకోవచ్చు. తద్వారా ఆశించిన మేర పన్ను ఆదాకు మార్గం సుగమం చేసుకోవచ్చు. అయితే, ప్రతి నెలా ప్రణాణళికాబద్ధంగా ఇన్వెస్ట్ చేయడం కాకుండా, ఆర్థిక సంవత్సరం చివర్లో పన్ను ఆదా సాధనాల్లో ఏకమొత్తంలో ఇన్వెస్ట్ చేసే వారు కూడా పెద్ద సంఖ్యలోనే ఉంటారు. అలాంటి వారు ఈ తరుణంలో ఈక్విటీ పెట్టుబడులతోపాటు, పన్ను ఆదా ప్రయోజనాన్ని ఇచ్చే ఈఎల్ఎస్ఎస్ ఫండ్స్‌ను పరిశీలించొచ్చు. ఈ విభాగంలో మంచి పనితీరు చూపిస్తున్న పథకాల్లో మిరే అస్సెట్ ట్యాక్స్ సేవర్ ఒకటి. మూడేళ్ల లాకిన్ ఉండే ఈ పథకంలో రూ.1.5 లక్షల పెట్టుబడిపై సెక్షన్ 80సీ కింద పూర్తి పన్ను మినహాయింపులు సొంతం చేసుకోవచ్చు. ఈ పథకం 2015 డిసెంబర్‌లో ప్రారంభం కాగా, నాటి నుంచి నేటి వరకు ఏటా 18.73 శాతం చొప్పున పెట్టుబడులపై ప్రతిఫలాన్ని అందించింది. గడిచిన ఆరు నెలల కాలంలో రాబడులు 14.51 శాతంగా ఉన్నాయి. ఏడాది కాలంలో రాబడి 17.30 శాతంగా ఉంది. మూడేళ్లలో 18 శాతం, ఐదేళ్లలో 19.21 శాతం, ఏడేళ్లలో ఏటా 18.55 శాతం చొప్పున ఇన్వెస్టర్లకు రాబడులను తెచ్చి పెట్టింది. ఈ పథకం రాబడులకు ప్రామాణికంగా పరిగణించే బీఎస్ఈ 500 టీఆర్ఐ (టోటల్ రిటర్న్ ఆన్ ఇండెక్స్)తో పోలిస్తే ఐదు, ఏడేళ్ల కాలంలో ఈ పథకంలో రెండు శాతం అధిక రాబడులు ఉన్నాయి. ఈక్విటీ ఎల్ఎస్ఎస్ విభాగం కంటే కూడా ఇవే కాలాల్లో ఈ పథకమే మెరుగ్గా పనిచేసింది. ప్రస్తుతం ఈ పథకం నిర్వహణలో 20431 కోట్ల ఆస్తులు ఉన్నాయి. పెట్టుబడిపై




ఇన్వెస్టర్ల నుంచి వసూలు చేసే ఎక్స్‌పెన్స్ రేషియో 1.58 శాతంగా ఉంది. 2017 నుంచి ఈక్విటీల్లో పూర్తి మొత్తంలో ఇన్వెస్ట్ చేస్తూ వస్తోంది. ప్రస్తుతం తన నిర్వహణలోని ఆస్తుల్లో 98.35 శాతం ఈక్విటీలకు కేటాయించింది. మిగిలిన 1.65 శాతం నగదు నిల్వల రూపంలో ఉంది. ఈక్విటీ పెట్టుబడుల్లోనూ 67 శాతం లార్జ్‌క్యాప్ కంపెనీల్లోనే ఉన్నాయి. మిడ్‌క్యాప్ కంపెనీలకు 25 శాతం కేటాయించగా, స్మాల్‌క్యాప్ కంపెనీల్లో 8.41 శాతం పెట్టుబడులు కలిగి ఉంది. పోర్ట్‌ఫోలియోలో మొత్తం 72 స్టాక్స్ ఉన్నాయి. పెట్టుబడుల పరంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగ కంపెనీలకు పెద్ద పీట వేసింది. 30.50 శాతం మేర పెట్టుబడులు ఈ రంగానికి చెందిన కంపెనీలకే కేటాయించింది. మొదటి నుంచి ఈ పథకం బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగ కంపెనీలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోంది. సేవల రంగ కంపెనీలకు 10 శాతం, ఇంధన రంగ కంపెనీలకు 9 శాతం, టెక్నాలజీ కంపెనీలకు 8.57 శాతం, హెల్త్‌కేర్ కంపెనీలకు 6.40 శాతం చొప్పు పెట్టుబడుల్లో కేటాయింపులు చేసింది.

# పొదుపు చేయాలంటే వ్యూహం తప్పనిసరి..

భారతదేశంలో ప్రజలను పెట్టుబడివైపు ప్రోత్సహించేలా వివిధ పెట్టుబడి పథకాలు అందుబాటులో ఉన్నాయి. ఏ పథకానికి ఆ పథకం ప్రత్యేక లక్షణాలతో ఉంటుంది. నెలవారీ ప్రీమియం చెల్లించే పథకాలతో పాటు ఒకేసారి వచ్చిన సొమ్మును పొదుపు చేసుకునేలా వివిధ పథకాలు ఎక్కువ ఆదరణ పొందాయి. వీటిల్లో జాతీయ పొదుపు ధ్రువీకరణ పత్రం విస్తృతంగా ప్రజలను ఆకట్టుకున్న పెట్టుబడి ఎంపికగా ఉంది. ఎన్ఎస్‌సీ అనేది స్థిర ఆదాయ పెట్టుబడి ప్రోగ్రామ్. ఇది హామీ ఇవ్వబడిన రాబడితో సురక్షితమైన, నమ్మదగిన ఎంపికను అందిస్తుంది. పన్ను ప్రయోజనాలు, ఆకర్షణీయమైన రాబడి రేట్ల కారణంగా మధ్యతరహా పెట్టుబడిదారులలో ప్రజాదరణ పొందింది. ఎన్ఎస్‌సిలు ఆర్థిక త్వ శాఖ నిర్ణయించిన కాలానుగుణ వడ్డీ రేటు సవరణలకు లోనవుతాయి. 2023-24 ఆర్థిక సంవత్సరం (జనవరి-మార్చి) నాలుగో త్రైమాసికంలో ప్రస్తుత ఎన్ఎస్‌సీ వడ్డీ రేటు సంవత్సరానికి 7.7 శాతంగా ఉంది. ఈ రేటు మునుపటి త్రైమాసికంతో (అక్టోబర్-డిసెంబర్ 2023) స్థిరంగా ఉంది. వడ్డీ ఏటా సమ్మేళనం చేస్తారు. అయితే ఈ పథకంలో పెట్టుబడి పెట్టడానికి ఎలాంటి ఎంపికలు అందుబాటులో ఉన్నాయో? ఓసారి తెలుసుకుందాం. ఎన్ఎస్‌సీలో పెట్టుబడి అనేది ఒక సాధారణ ప్రక్రియ. ఇది రెండు ప్రాథమిక మార్గాలను అందిస్తుంది. ఆఫ్‌లైన్ (ఫిజికల్ సర్టిఫికేట్), ఆన్‌లైన్ (ఈ-మోడ్) ద్వారా పెట్టుబడి పెట్టవచ్చు. ఈ నేపథ్యంలో ఆఫ్‌లైన్ పెట్టుబడి విధానం గురించి చూద్దాం. ఎన్ఎస్‌సీలు భారతదేశంలోని ఏదైనా పోస్టాఫీసు శాఖలో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంటాయి.అక్కడ ఫారమ్‌ను తీసుకుని మీ వివరాలు, ప్రాధాన్య డిపాజిట్ మొత్తం, ఎంచుకున్న మెచ్యూరిటీ వ్యవధి (ప్రస్తుతం 5 సంవత్సరాలకు పరిమితం), నామినీ సమాచారాన్ని పూరించండి. మీ గుర్తింపు రుజువు పత్రాలైన ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, చిరునామా రుజువు పత్రాలైన ఆధార్ కార్డు, ఓటర్ ఐడీతో పాటు స్వీయ




ధ్రువీకృత కాపీలను సమర్పించాలి.అనంతరనం మీరు నగదు రూపంలో లేదా చెక్కు ద్వారా చెల్లింపును పెట్టవచ్చు. ఈ పథకంలో కనీస పెట్టుబడి రూ. 100గా ఉంటే గరిష్ట పెట్టుబడికి మాత్రం పరిమితి లేదు. సంబంధిత అధికారులు మీకు ఫిజికల్ సర్టిఫికేట్‌ను రూపొందించి జారీ చేస్తారు. ఇది మీ పెట్టుబడికి సాక్ష్యంగా ఉపయోగపడుతుంది కాబట్టి దానిని సురక్షితంగా నిల్వ ఉంచుకోండి.ఆన్‌లైన్‌లో పెట్టుబడి ఇలా మీరు పోస్టాఫీసులో సేవింగ్స్ ఖాతాను కలిగి ఉంటే, ఇంటర్నెట్ బ్యాంకింగ్ యాక్సెస్ కలిగి ఉంటే మీరు ఎన్ఎస్‌సీలో ఆన్‌లైన్ పెట్టుబడులు పెట్టవచ్చు. జనరల్ సర్వీసెస్కి నావిగేట్ చేసి సర్వీస్ రిక్వెస్ట్‌లుపై క్లిక్ చేయాలి. “కొత్త అభ్యర్థనలు” ఎంపిక చేసి ఆపై ఎన్ఎస్‌సీ ఖాతా తెరవండి అనే ఆప్షన్‌ను ఎంచుకోవాలి. మీ డిపాజిట్ మొత్తాన్ని ఇన్‌పుట్ చేసి, మీ పోస్టాఫీస్ సేవింగ్స్ ఖాతాతో అనుబంధించిన డెబిట్ ఖాతాను ఎంచుకోండి. నిబంధనలు మరియు షరతులకు అంగీకరించి మీ లావాదేవీ పాస్‌వర్డ్‌ను అందించాలి. అనంతరం డిపాజిట్ రసీదు డౌన్‌లోడ్ చేసుకోవాలి.

# మూలధన పెట్టుబడులకే అగ్రప్రాధాన్యం



న్యూఢిల్లీ: దేశంలో ప్రైవేటు పెట్టుబడులు ఇప్పటికీ ప్రోత్సాహకరంగా లేకపోవటంతో బడ్జెట్లో ప్రభుత్వం మూలధన పెట్టుబడులను (క్యాపెక్స్) మరింతగా పెంచటంపై దృష్టి సారించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆర్థిక వృద్ధిని ఉత్తేజితం చేయడం కోసం మౌలిక వసతులపైనే అధికంగా దృష్టి పెట్టే వీలుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు.. ఏప్రిల్, మే నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఫిబ్రవరి ఒకటో తేదీన ఆర్థిక నిర్మలా సీతారామన్ తాత్కాలిక బడ్జెట్ ప్రతిపాదించనున్నారు. కొవిడ్-19 తర్వాత ప్రభుత్వం క్యాపెక్స్‌కే ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న కారణంగా ఆర్థిక రంగం నిద్రాణ స్థితి నుంచి మేల్కొని పరుగులు తీయడం ప్రారంభించింది. ఫలితంగా గత మూడేళ్ల కాలంలో 7 శాతం వృద్ధిని నమోదు చేస్తూ వస్తోంది. ప్రపంచంలోని పెద్ద ఆర్థిక వ్యవస్థలన్నింటిలో ఇదే అధికం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం మూలధన పెట్టుబడులకు రూ.10 లక్షల కోట్లు కేటాయిం చింది. 2020-21లో ఇది రూ.4.39 లక్షల కోట్లు కాగా 2022-23లో 35 శాతం పెంచి రూ.7.5 లక్షల కోట్లు కేటాయించారు. 2023-24 బడ్జెట్లో ఇది 37.4 శాతం పెరిగింది. ఆ రకంగా చూసినట్టయితే రాబోయే బడ్జెట్లో కూడా భారీ మొత్తంలో నిధులు ఇందుకు కేటాయించే ఆస్కారం ఉందన్నది కొందరి అంచనా. ప్రభుత్వం క్యాపెక్స్ పై అత్యధికంగా దృష్టి సారిస్తుందని, దీనివల్ల విభిన్న రంగాల్లో సామర్థ్యాలు ఉత్తేజితం అవుతాయని ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ పరిశోధనా విభాగం హెడ్ శేషాద్రి సేన్ అన్నారు. పెట్టుబడుల మద్దతుతో ఉత్పాదకత పెరిగి తద్వారా ఉపాధి కల్పన, డిమాండు, ఎగుమతులు జోరందుకుంటాయని, వీటన్నింటి ప్రభావం ఆర్థిక వృద్ధిపై ఉంటుందంటున్నారు. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం కాపెక్స్ కోసం రూ.10.2 లక్షల కోట్లు మాత్రమే కేటాయించే ఆస్కారం ఉన్నదని ఇక్రా అంటోంది. మూలధన పెట్టుబడిలో స్వల్ప వృద్ధి ప్రభావం ఆర్థిక కార్యకలాపాల పైన, జీడీపీ పైన ఉండవచ్చునం టోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-నవంబరు నెలల మధ్య కాలంలో క్యాపెక్స్ 31 శాతం పెరిగి రూ.5.9 లక్షల కోట్లకు చేరింది. 2024 సంవత్సరపు బడ్జెట్ అంచనాల కన్నా ఇది 58.5 శాతం అధికం. వృద్ధి అత్యధికంగా ఉన్న కారణంగా పెట్టుబడి వ్యయాలు 2023 అక్టోబరులో 14.9 శాతం తగ్గాయి. గత ఏడాది ఏప్రిల్ తర్వాత ఇదే తొలి క్షీణత. కాగా నవంబరులో మాత్రం 1.6 శాతం పెరిగాయి. రూ.73,210 కోట్లు ఉంది. బడ్జెట్లో నిర్దేశించిన రూ.10 లక్షల కోట్ల లక్ష్యం చేరాలంటే నెలవారీ సగటు రూ.83,400 కోట్లు ఉండాలి. భారత దేశం మౌలికంగా ఇన్‌ఫ్రా కొరత ఉన్న దేశం. ఈ లోటును పూడ్చడానికి ప్రభుత్వం ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహిస్తూ ఉంటుంది. ఇటీవల వృద్ధి పుంజుకోవడం తో కొన్ని రంగాల్లో ప్రైవేటు పెట్టుబడులు ఊపందుకున్నాయి.

## ఐసీఐసీఐ బ్యాంక్ లాభం రూ.11,053 కోట్లు

ముంబై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24)లో డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికానికి (క్యూ3) ఐసీఐసీఐ బ్యాంక్ ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన 25.7 శాతం వృద్ధితో రూ.11,052.60 కోట్లకు చేరుకుంది. మొండి బకాయిల కోసం కేటాయింపులు తగ్గడం ఇందుకు దోహదపడింది. కాగా, ఈ క్యూ3లో బ్యాంక్ స్టాండ్‌ఎలోన్ నికర లాభం 23.6 శాతం పెరిగి రూ.10,272 కోట్లుగా నమోదైంది. గడిచిన మూడు నెలలకు బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 13.4 శాతం వార్షిక వృద్ధితో రూ.18,678 కోట్లకు చేరుకోగా.. నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) మాత్రం 4.43 శాతానికి తగ్గింది. మరిన్ని విషయాలు.. గడిచిన త్రైమాసికంలో బ్యాంక్ దేశీయ రుణాల వృద్ధి 18.8 శాతంగా నమోదు కాగా.. ఇతర ఆదాయం 19.8 శాతం పెరుగుదలతో రూ.5,975 కోట్లకు ఎగబాకింది.

# పాత వాహనాలనే ఈవీలుగా మారిస్తే!

ముంబయి: పాత వాహనాలను తుక్కు కింద మార్చడం కంటే వాటిని విద్యుత్ వాహనాలు (ఈవీ)గా మార్చిన వారికి ప్రోత్సాహకాలివ్వడాన్ని పరిశీలించాలని ఒక నివేదిక ప్రభుత్వానికి సూచిస్తోంది. ప్రస్తుతం ‘వాహన తుక్కు విధానం’ కింద పాత వాహనాలను తుక్కు కింద ఇచ్చిన వార్కి కొత్త వాహనాల కొనుగోలులో రాయితీ ఉంటోంది. మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ సంస్థ ప్రైమస్ పార్టనర్స్, యూరోపియన్ బిజినెస్ అండ్ టెక్నాలజీ సెంటర్(ఈటీబీ) సంయుక్తంగా కలిసి రూపొందించిన నివేదిక ఏమంటోందంటే.. ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్ (ఐసీఈ) ఆధారిత వాహనాలను విద్యుత్ వాహనాలుగా మార్చడం (రెట్రోఫిట్)లో పలు సవాళ్లు ఉన్నాయి. ప్రభుత్వం కనుక ప్రోత్సాహకాలు ఇస్తే, పరిశ్రమ, ప్రజల సహకారంతో వీటిని సులువుగా అధిగమించొచ్చు. 15 ఏళ్లకు పైబడ్డ వాణిజ్య వాహనాలు, 20 ఏళ్లకు పైగా నడుస్తున్న ప్రయాణికుల వాహనాలను రీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. లేదంటే తుక్కు కింద ఇవ్వొచ్చు. అయితే తుక్కు కింద మార్చడం కంటే ఈవీగా మారిస్తే ప్రస్తుత వాహనాల జీవిత కాలం పెరుగుతుంది. 2023లో అంతర్జాతీయ రెట్రోఫిట్ వాహన మార్కెట్ విలువ 65.94 బిలియన్ డాలర్లు (సుమారు రూ.5.47 లక్షల కోట్లు)గా ఉందని అంచనా. 2032 కల్లా ఇది 7.4% వృద్ధితో 125.37 బిలియన్ డాలర్ల (సుమారు రూ.10.40 లక్షల కోట్ల)కు చేరొచ్చు. కొత్త ఈవీలను కొనుగోలు చేయడం కంటే రెట్రోఫిట్ వల్ల పెట్టుబడులపై ప్రతిఫలాల(ఆర్ఓఐ)ను వేగంగా పొందొచ్చు. ముఖ్యంగా మీడియం-




డ్యూటీ ట్రక్కులకు రెట్రోఫిట్ వల్ల బ్రేక్ ఈవెన్ అయిదేళ్లకే రావొచ్చు. కొత్త వాహనాలను కొనుగోలు చేస్తే, బ్రేక్ ఈవెన్ 8 ఏళ్లవరకు పట్టొచ్చు. పాత వాహనాన్ని ఈవీగా మార్చడానికి పెట్టిన ఖర్చు, ఇంధన ఆదా వల్ల ఎంత కాలానికి పూడుతుందన్నదే ఈ బ్రేక్ ఈవెన్‌ను సూచిస్తుంది. వేగవంత బ్రేక్ ఈవెన్ వల్ల వార్షిక ఇంధన ఆదా భారీ స్థాయిలో ఉంటుంది.బస్సులకు సైతం రెట్రోఫిట్ వల్ల బ్రేక్ ఈవెన్ నాలుగేళ్లకే రావచ్చు. కొత్త ఈవీ కొనుగోలు వల్ల ఇది 8 ఏళ్లు పట్టొచ్చు. ప్రస్తుతానికి రెట్రోఫిటింగ్ రంగం పెద్దగా ప్రాచుర్యం పొందకున్నా.. సాంకేతికత సరళీకరణ వల్ల వేగంగా వృద్ధి చెందడానికి మంచి అవకాశాలున్నాయి.

# పారిశ్రామిక, లాజిస్టిక్ వసతులకు డిమాండ్ అదుర్స్

న్యూఢిల్లీ: దేశంలో పారిశ్రామిక, లాజిస్టిక్ వసతులకు డిమాండ్ జోరుగా ఉంది. ఎనిమిది ప్రధాన నగరాల్లో గత ఏడాది డిమాండ్ 8 శాతం పెరిగి చారిత్రక గరిష్ఠ స్థాయికి చేరిందని రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ సంస్థ సీబీఆర్ఈ చెబుతోంది. 2022లో పారిశ్రామిక లాజిస్టిక్ వసతుల లీజింగ్ 3.6 కోట్ల చదరపు అడుగులుండగా 2023లో అది 3.88 కోట్ల చదరపు అడుగులున్నట్టు తాజా నివేదికలో తెలిపింది. ప్రధానంగా థర్డ్ పార్టీ లాజిస్టిక్ కంపెనీలే (3పీఎల్) ఈ డిమాండుకు కారణమని పేర్కొంది. 2023లో పారిశ్రామిక, లాజిస్టిక్ విభాగం లీజింగ్‌లో ఈ కంపెనీల వాటా 45 శాతం ఉంది. ప్రపంచ ఆర్థిక సవాళ్లను కూడా ఈ రంగాలు తట్టుకుని నిలబడ్డాయనేందుకు ఇది నిదర్శనమని సీబీఆర్ఈ చైర్మన్, సీఈఓ (ఆగ్నేయాసియా, పశ్చిమాసియా, ఆఫ్రికా) అన్షుమన్ మాగజైన్ అన్నారు. ఈ-కామర్స్, రిటైల్, తయారీ రంగ కంపెనీలు సరఫరా వ్యవస్థ కార్యకలాపాలను 3పీఎల్ కంపెనీలకు ఔట్‌సోర్సింగ్ ఇవ్వడమే అవి అధిక



మొత్తంలో స్థలా లు లీజింగ్ తీసుకోవడానికి కారణమని ఆయన చెప్పారు. స్టోరేజి అవసరాలు, వ్యయ నియంత్రణ, కార్మిక శక్తిని సమీకరించడంలో గల కష్టాల నుంచి బయటపడేందుకే పెద్ద కంపెనీలన్నీ ఔట్‌సోర్సింగ్‌కు ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెబుతున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**